



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 89 | ది. 11-06-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ. 3/-


## చంద్రబాబు అధికారంలోకి రాకతో పెరిగిన భూముల ధరలు



**అమరావతి :జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి సీఎం కాబోతున్న క్రమంలో అమరావతిలో భూముల ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. ఇక్కడి స్థిరాస్తుల ధరలు ఏకంగా 100 శాతం పెరిగినట్లు సమాచారం. మంగళగిరి, అమరావతి, విజయవాడ ప్రాంతాల్లో భూముల ధరలు రెండింతలు పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. చంద్రబాబు అధికారంలోకి రాకతో పెరిగిన భూముల ధరలు

# 'ప్రధాని'గా బాధ్యతలు స్వీకరించిన 'మోదీ'

- 9.30కోట్ల రైతులకు, రూ.20వేల కోట్ల ఆర్థిక సాయం విడుదలపై తొలి సంతకం



**న్యూ ఢిల్లీ :** కేంద్రంలో మరోసారి ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం కొలువు దీరింది. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య్ పథ్ వేదికగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం పార్లమెంట్ పరిధిలోని సౌత్ బ్లాక్‌లో ఉన్న పీఎంవో కార్యాలయంలో ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ వెంటనే పీఎం కిసాన్ నిధుల విడుదల ఫైల్ పై తొలి సంతకం చేశారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం విడులైంది. అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు.


# సీనియర్లకు సముచిత స్థానం

- మంత్రి వర్గం కూర్పు పై చంద్రబాబు కసరత్తు
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేశ్ కి శాఖలు ఖరారు

**విజయవాడ, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** భారీ అంచనాల మధ్య ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతోంది. చంద్రబాబు మంత్రివర్గంలో జనసేన, బీజేపీ భాగస్వాములు కానున్నాయి. కొద్ది రోజులుగా పవన్ ప్రభుత్వంలో చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత కొనసాగింది. దీని పైన పవన్ క్లారిటీ ఇచ్చారు. అటు లోకేశ్ సైతం మంత్రివర్గంలో చేరనున్నారు. కొత్త ప్రభుత్వంలో ఇద్దరి పాత్ర పైన స్పష్టత వచ్చింది. ఎన్నికల హామీల అమలు..మూడు పార్టీల సమన్వయం ఈ ఇద్దరికి కీలకంగా మారనుంది. ఇద్దరి శాఖలు ఖరారయ్యాయి.

**చంద్రబాబు కసరత్తు** ఏపీలో ఈ సారి పాలన – మిత్రపక్షాలతో సమన్వయం చంద్రబాబు సమర్ధతకు పరీక్షగా మారుతోంది. జనసేన, బీజేపీ నుంచి మంత్రుల సంఖ్య..శాఖల పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. పవన్, బీజేపీ ముఖ్య నేతలతో చర్చించారు, 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు, పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. టీడీపీ నుంచి 135 గెలవటం..అందునా గెలిచిన వారిలో సీనియర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తో మంత్రుల ఎంపిక పైన చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. సామాజిక –ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

**మూడు పార్టీలకు పదవులు**ఇక..జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. ప్రస్తుతం చేతిలో సినిమాలు ఉండటంతో మంత్రివర్గంలో చేరాలా వద్దా అనే అంశం పైన పవన్ కొద్ది రోజులుగా డైలమాలో ఉన్నారు. అయితే, ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. తాజాగా, ఒక జాతీయ మీడియాతో పవన్ ఈ విషయాన్ని స్పష్టం చేసారు. ఇదే అంశం పైన చంద్రబాబు – పవన్ మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. జనసేనకు నాలుగు మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. జనసేన నుంచి ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏ శాఖలు ఇవ్వాలనే దాని పైన ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చారు.



**పవన్ –లోకేశ్ శాఖలు** దీంతో..పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరటం ఖాయమైంది. డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కు హోం – గ్రామీణాభివృద్ధి శాఖలు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో జనసేనకు మంత్రి పదవి దక్కకపోవటంతో ఏపీలో జనసేనకు 4–5 శాఖలు కేటాయించాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. ఇక..నారా లోకేశ్ కు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖలు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే, ఈ సారి రాజధాని – యువతకు ఉపాధి కల్పన కీలకం కావటంతో ఈ శాఖలు కేటాయిస్తున్నట్లు కనిపిస్తోంది. అమరావతి నిర్మాణం సైతం పట్టణాభివృద్ధి పరిధిలోకి రానుంది. రాజధాని కోసం ప్రత్యేక సమయం కేటాయించాల్సి ఉండటంతో..లోకేష్ వద్దే ఉంచుతారా లేక, గతంలో పర్యవేక్షించిన నారాయణకు తిరిగి అప్పగిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# దేశం మొత్తం మారుమోగుతోన్న తెలుగోడి పేరు !

## ఒకేసారి నాలుగు రికార్డులు



**గుంటూరు, జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి) :** అటు దేశ రాజకీయాల్లో, ఇటు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర అంశం నెలకొంది. ఇప్పుడు అందరూ గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన ఆయన గురించే మాట్లాడుకుంటున్నారు. ఆయనే పెమ్మసాని చంద్రశేఖర్. ఆయన ఆస్తులు చూసి దిమ్మతిరిగిపోయింది. టీడీపీ నుంచి గుంటూరు ఎంపీగా పోటీ చేసి తొలిసారే విజయాన్ని నమోదు చేశారు. ఇంతటితో అయిపోలేదు. ఇప్పుడు పెమ్మసాని పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. ఈయనకు అదృష్టం మామూలుగా లేదు. తొలిసారిగా టీడీపీ పార్టీలో సీటు రావడం.. ఎంపీగా పోటీ.. ఆపైన తొలిసారి విజయం.. కేంద్ర కేబినేట్‌లో స్థానం దక్కడం.. అంతేగాకుండా ఆయన ఆస్తుల గురించి కూడా చాలా మంది మాట్లాడుకుంటున్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ తన ఆస్తుల విలువ ఏకంగా రూ. 5,705 కోట్లుగా వెల్లడించడంతో తెలుగు రాష్ట్రాల నుంచి అత్యంత ఐశ్వర్యవంతుడైన ఎంపీగా పెమ్మసాని రికార్డ్ క్రియేట్ చేశారు. అంతేగాక మోదీ ప్రభుత్వ కేబినేట్‌లో చోటు దక్కడంతో మంత్రి మండలిలో ఉన్న అత్యంత ధనవంతులలో ఒకరిగా పెమ్మసాని నిలిచారు. రాజ్యసభ, లోక్‌సభలకు పోటీచేసిన అభ్యర్థులలో అత్యంత ధనవంతుడు పెమ్మసాని చంద్రశేఖర్. ఈయన గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని బుర్రిపాలెం గ్రామంలో జన్మించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చారు. ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదువుకుని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీయస్ పూర్తి చేశారు. ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లి అక్కడ తన ప్రతిభతో వ్యాపార రంగంలో రాణించి నేడు కోట్ల రూపాయలకు అధిపతి అయ్యారు. పుట్టిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన ఎంట్రీ ఇచ్చారు. ఆయన వ్యక్తిగతంగా డాక్టర్ కావడం.. అదే స్థాయిలో ప్రధాని మోదీ కూడా వారికి వైద్య, ఆరోగ్య శాఖ కేటాయించారు.

# మాజీ సీఎం జగన్‌కు లిక్కర్ షాక్



**అమరావతి, జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయకేతనం ఎగురవేసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. దీంతో ఎన్డీయే కూటమి అధికారాన్ని చేపట్టనుంది. ఈ నేపథ్యంలో ఏపీలో కొత్త ప్రభుత్వం ఇంకా కొలువుదీరలేదు. సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయలేదు. కానీ అప్పుడే విపక్షాలను టార్గెట్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. జగన్ సర్కార్‌లో కీలక అధికారులుగా వ్యవహరించిన వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. తద్వారా జగన్‌ని ఇబ్బంది పెడతారని తెలుస్తోంది. అందులో భాగంగానే అతిపెద్ద కుంభకోణంగా భావిస్తున్న మద్యంపై పడినట్లు సమాచారం. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం పాలసీని మార్చింది. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలను నడిపింది. నాసిరకం మద్యంతో పాటు, ధరలను అమాంతం పెంచింది. కేవలం నగదు లావాదేవీలనే ప్రోత్సహించి భారీ కుంభకోణానికి పాల్పడిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీంతో సీఐడి విచారణ పనిలో పడింది. అయితే వాసుదేవ రెడ్డి అప్రూవర్‌గా మారిపోయారని టీడీపీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. మద్యం పాలసీలో లోపాలు, ఎవరెవరు ఉన్నారు? ఎంత దోపిడీ జరిగింది? అందులో కీలక నేతల హస్తం ఏ మేరకు ఉంది? ఎంత మొత్తంలో అందింది? వంటి వివరాలను వాసుదేవరెడ్డి సీఐడికి వివరించినట్లు టీడీపీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. అయితే గత మూడు రోజులుగా వాసుదేవిరెడ్డి ఇంట్లో తనిఖీలు కొనసాగుతుండడం కూడా సీఐడి పట్టుదలను తెలియజేస్తోంది. మొత్తం మద్యం పాలసీపై పెద్ద ఎత్తున మధనం జరుగుతున్నట్లు సమాచారం. దీంతో వాసుదేవరెడ్డి ద్వారా జగన్ చుట్టూ ఉచ్చు బిగించాలన్నదే ఈ ప్రయత్నమని తెలుస్తోంది. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మధ్యలో జరిగిన అవినీతిని చంద్రబాబు నేరుగా బయట పెడతారని సమాచారం. ఏదైతేనేం లిక్కర్ షాక్‌తో జగన్ సైతం ఓ రకంగా ఆందోళన పడుతున్నట్లు తెలుస్తోంది.

## మోదీ అధ్యక్షతన తొలిసారి కేబినెట్ భేటీ




**న్యూఢిల్లీ** ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్రమంత్రివర్గం సోమవారం సమావేశమైంది. పీఎంఏవై కింద మరో 3 కోట్ల ఇళ్లు నిర్మించేందుకు తొలి కేబినెట్ ఆమోదం తెలిపింది. నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని అయ్యాక లోక్ కల్యాణ్ మార్గ్‌లోని మోదీ నివాసంలో కేబినెట్ తొలిసారి సమావేశమైంది. ఈ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంతకుముందు, రైతులకు సంబంధించి పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై మోదీ తొలి సంతకం చేశారు. దీంతో 9.3 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సహాయం అందనుంది. కేబినెట్ భేటీకి ముందు పీఎంవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాను కలిసిన సోనియాగాంధీ

**న్యూఢిల్లీ** బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ కలిశారు. నిన్న మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్ ప్రధాని వచ్చారు. ఇక్కడే ఉన్న షేక్ హసీనాను నెహ్రూ కుటుంబం కాంగ్రెస్ నేతలు కలిశారు. ఇరు కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకలు బంగ్లా ప్రధానిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.

## పేరు మార్పు

పెడన వాస్తవ్యురాలైన నేను వివాహము కాక ముందు నన్ను పుట్టింటి వారి ఇంటి పేరుతో రౌతుల వెంకటేశ్వరమ్మ అని పిలిచేవారు. వీణం రామారావుతో వివాహము జరిగిన తరువాత నా పేరు వీణం వెంకటేశ్వరమ్మ గా మారింది. ఆధార్ కార్డులో కూడా నా పేరు వీణం వెంకటేశ్వరమ్మ గానే నమోదైంది. ఇక పైన నన్ను వీణం వెంకటేశ్వరమ్మ గానే పిలవాలని తెలియచేయుచున్నాను.

✆ 88973 15798

# కుల సర్వే " కసరత్తు కు నిపుణులతో– బీసీ కమిషన్ భేటీ

**కార్యాచరణ లో భాగంగా వివిధ రంగాల విషయ నిపుణులతో సుధీర్ఘ సమాలోచనలు**

**విధి విధానాల ఖరారుకు మేధావుల అభిప్రాయాలు కోరిన బీసీ కమిషన్**

**ప్రశ్నావళి (ఫార్మాట్) లో చేర్చాల్సిన ప్రశ్నలపై సలహాలను, సూచనలను కోరిన బీసీ కమిషన్**

**కమిషన్ పనితీరుపై ప్రశంసలు–ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం ను అభినందించిన పీపుల్స్ కమిటీ బృందం**



**హైదరాబాద్ :జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే "సామాజిక , ఆర్థిక కుల సర్వే" (కుల గణన) కు సంబంధించి, తాము వెలిబుచ్చిన మౌఖిక అభిప్రాయాలను, లిఖిత పూర్వక ప్రతిపాదనలను పరిశీలించి, తగు విధంగా చర్యలు చేపట్టడానికి వీలుగా, ప్రభుత్వానికి నివేదిక అందచేయాలని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సస్ విషయ నిపుణులు, మేధావుల ప్రతినిధుల బృందం రాష్ట్ర బీసీ కమిషన్ ను కోరింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో నిర్దిష్టంగా "కుల సర్వే" మొదలు పెట్టడానికి గానూ, పూర్తి స్థాయి "కార్యాచరణ ప్రణాళిక" రూపొందించి ఇవ్వాలని, ప్రభుత్వం బీసీ కమిషన్ ను కోరింది. కాగా రాష్ట్రంలో ఇప్పటికే అధికారికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కులసర్వే చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యం లోనే "కుల సర్వే" కు విధి విధానాల ఖరారు, ప్రశ్నావళి రూపకల్పన, అవలంభించాల్సిన పద్ధతులు మున్నగు అంశాలపై రాష్ట్ర బీసీ కమిషన్ పని మొదలు పెట్టింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, సభ్యులు సి. హెచ్ ఉపేంద్ర, శుభ ప్రద్ పటేల్, కే. కిశోర్ గౌడ్, సభ్య కార్యదర్శి బి. బాల మాయ దేవి (ఐ.ఏ.ఎస్) లతో, పీపుల్స్ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ ఖైరతాబాద్(హైదరాబాద్) రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమాలోచనలలో జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్ రావు , ప్రొఫెసర్ ఐ.తిరుమలి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ పద్మజాషా, ప్రొఫెసర్ నరేంద్ర బాబు, డాక్టర్ ఎస్ పృధ్వీ రాజ్ , దేవల్ల సమ్మయ్య , సతీష్ కొట్టే తదితరులతో కూడిన ప్రతినిధి బృందం మౌఖికంగా తమ అభిప్రాయాలను, సలహాలను, ఇచ్చింది. పలు ఆక్షేపణ లను వెలిబుచ్చింది. లిఖిత పూర్వకంగా పలు అధ్యయన పత్రాలను అందజేసింది. విషయ నిపుణులు, మేధావుల తో జరిగిన ఈ సమావేశం సుధీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భం గా తమిళనాడు, కర్ణాటక , ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల లో నిర్వహించిన "కుల సర్వే" లపై లోతుగా చర్చించారు. ఆయా రాష్ట్రాలలో సర్వే లు చేస్తున్నపుడు ఉత్పన్నమైన న్యాయపరమైన సమస్యలు, ప్రజల స్పందన, సాంకేతికంగా వివిధ అంశాలు, సాఫ్ట్ వేర్ ను రూపొందించడం, ఇలా ఒక్కొక్కటిగా కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం ఈ ప్రతినిధుల బృందం కు సాధికారికంగా వివరించారు. . మౌఖికంగా అనేక అంశాలను, సోదాహరణంగా ప్రతినిధుల బృందం కు వివరించారు. ఈ నేపథ్యం లో పీపుల్స్ కమిటీ తమ సంతృప్తి ని వ్యక్తం చేసింది. ప్రత్యేకంగా ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం ను అభినంధించింది. ఈ భేటీ ఫలవంతంగా జరిగిందని పీపుల్స్ కమిటీ తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది. రాష్ట్ర బీసీ కమిషన్ కొనసాగిస్తున్న "కుల సర్వే" ఆక్షన్ ప్లాన్ తయారీ లో భాగంగా, త్వరలో రాష్ట్రం లోని అన్ని వర్గాల, ప్రతినిధులు, మేధావులు, ప్రజా, కుల సంఘాలను ఆహ్వానిస్తామని ఛైర్మన్ కృష్ణమోహన్ రావు తెలిపారు. వారంలోపే తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకొని, నిర్మాణాత్మకంగా, హేతుబద్ధం గా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆయన వివరించారు.

# శ్రీ తిరుపతమ్మ గోపయ్య వార్ల దేవస్థానం హుండీ లెక్కింపు

## 3 నెలల 28 రోజుల కాలానికి ఆలయానికి వచ్చిన ఆదాయం రూ.3.97 లక్షలు

**మైలవరం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి):** మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామ శివారు బొర్రగూడెం గ్రామములో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ గోపయ్య వార్ల దేవస్థానకు చెందిన హుండీలను సోమవారం లెక్కించగా మొత్తం రూ.3,97,500 లు ఆదాయం దేవాలయానికి సమాకూరిన ట్లు కార్యనిర్వహణా అధికారి బొగ్గవరపు రవీంద్ర బాబు ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటలకు శ్రీ తిరుపతమ్మ గోపయ్య వార్ల దేవస్థానం ఆలయ ప్రాంగణములో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మరియు చైర్మెన్ శ్రీ చెలికాని వెంకట సత్య వర ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి అంబారుపేట కార్యనిర్వాహణాధికారి పామర్తి సీతారామయ్య, భక్తులు మరియు హిందూ భక్త సమాజం సభ్యుల సమక్షములో సదరు ఆలయ హుండీలు తెరచి లేక్కించడం జరిగిందని వెల్లడించారు.

# ప్రిస్టోన్ ప్రైమ్ మాల్ శాఖ శుభారంభం



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ లో గల ప్రిస్టోన్ ప్రైమ్ మాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ శాఖను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతులు మీదుగా సోమవారం ప్రారంభోత్సవం చేయుట జరిగింది. ఈ సందర్భంగా పిస్తా హౌస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా మొహ్మద్ మాఖసూద్



అలీ,మొహ్మద్ అబ్దుల్ మజీద్, మొహ్మద్ ముద్దసిర్ అలీ, మొహ్మద్ ముబషీర్ అలీ, మొహ్మద్ ముషరాఫ్ అలీ, మొహ్మద్ జీషాన్ అలీ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దీపక్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను కలిసిన ఏపిజెఏసి నేతలు



**వెలగపూడి,జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** నూతనంగా నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను ఏపి జెఏసి పక్షాన చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.వి. శివారెడ్డి, జి.హృదయ రాజు ఆధ్వర్యంలో విజయవాడ సి.యస్ క్యాంప్ కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంకా కొన్ని శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులకు జీతాలు అందని విషయం, బకాయిలు చెల్లించాలని, అనేక సమస్యలపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని ఏపి జెఏసి నాయకులు సి .యస్ ని కోరారు. సి యస్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వ ఏర్పాటు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సిద్ధం చేస్తున్నామని, ఉద్యోగ, ఉపాధ్యాయ , పెన్షనర్ల సమస్యలపై జూన్ 12 తర్వాత ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి జెఏసి సెక్రటేరియట్ కు చెందిన కో – చైర్మన్లు , డిప్యూటీ సెక్రటరీ జనరల్, వైస్ చైర్మన్ లు, సెక్రెటరీస్, పబ్లిసిటీ సెక్రటరీ లు చంద్రశేఖర్, సేవా నాయక్, శోభన్ బాబు, వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, వేణు మాధవ్, రఘుబాబు, రాజ బాబు,జాని భాష, విద్య, రంగారావు, కిషోర్ కుమార్, సుధాకర్ ,రామకృష్ణ, సుబ్బనారాయణ పాల్గొని ఏపి జెఏసి పక్షాన నూతన సి.యస్ కి ఏపి జెఏసి చైర్మన్ కె.వి. శివారెడ్డి , సెక్రటరీ జనరల్ జి.హృదయ రాజు అభినందనలు తెలిపారు.

# ఆనంను కలిసిన కంచర్ల కాటంరెడ్డి

**అనుమసముద్రంపేట జూన్ 10 (వార్తాప్రభ)** ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని ఏఎస్ పేట మండలం చీరమన మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు మండల టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆనం నివాసానికి వెళ్లి ఆత్మకూరు ఎమ్మెల్యే గా గెలుపొందిన ఆనం రామ నారాయణ రెడ్డిని శాలువా కప్పి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరమణ గ్రామానికి చెందిన నాగరాజు విజయ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.





# క్రమశిక్షణకు మారుపేరు ప్రసన్న కుమార్

## పదవీవిరమణ సందర్భంగా ఘన సన్మానం



**రాజమహేంద్రవరం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** నవోదయ విద్యాలయం మార్కాపురం ప్రిన్సిపల్ బిఈజి ప్రసన్నకుమార్ పదవీ విరమణ మహోత్సవం రాజమహేంద్రవరం బొమ్మూరులో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. వివిధ ప్రాంతాల్లో ఆయన ద్వారా విద్యాభ్యాసం పొందిన పూర్వ విద్యార్థులు, సహోద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రసన్న కుమార్ తో వారికి గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయునిగా తన ప్రస్థానం ప్రారంభించిన ప్రసన్నకుమార్ నిబద్ధత, క్రమశిక్షణ,కార్య దక్షతతో అందరి మన్ననలు పొందగలిగారన్నారు. తన ఉద్యోగ కర్తవ్యం నిర్వహణలో విద్యార్థులకు పాఠశాలకు మేలు జరుగుతుందన్నప్పుడు రాజీ పడకుండా పనిచేశారన్నారు. ఈ క్రమంలో ఉన్నతాధికారులను సైతం ఎదిరించేందుకు వెనకాడనీ వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. ఆయన అలవర్చిన క్రమశిక్షణ విద్యాభ్యాసంతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సేవలను అందించాలని పలువురు కోరారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్ దంపతులను అడ్డతీగల ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థులు, దుశ్శాలువాలు,పూమాలలు, సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు. తన పదవీ విరమణ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలతో విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు,డి ఈ అంజయ్య, పాడేరు ఎస్పీ కార్యాలయ సూపరింటెండెంట్ చక్రారెడ్డి,మార్కాపురం నవోదయ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతి,పలువురు ప్రధానోపాధ్యాయులు,ఇంజనీర్లు న్యాయవాదులు జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'భూమి కిచెన్స్" ప్రారంభోత్సవ కార్యక్రమం



**పేట్ బషీరాబాద్ జూన్ 10 (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని సెంట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన "భూమి కిచెన్స్" రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గారు మాట్లాడుతూ వినూత్నమైన రుచిలో నాణ్యతతో కూడిన భోజనాన్ని వినియోగదారులకు అందిస్తే రెస్టారెంట్ వ్యాపారం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల లక్ష్మీ దేవేందర్, రవీందర్ యాదవ్, దప్పు కిరణ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మల్లేశా, మధు, సత్యనారాయణ, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, బూర్గుబావి సత్యనారాయణ, మహేష్, ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది -ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**నిజాంపేట్ జూన్ 10 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీరామ కుంట చెరువును సోమవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని, భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతోపాటు, అధికారులు, ప్రజలపై ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ అంటే ముంపుకు గురయ్యే ప్రాంతంగా ముద్రపడిందని కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా మేము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామ కుంట, ఎల్లం బాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు, డిఈలు దాసయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హింసను విడనాడండి అహింసా మార్గంలో పరిపాలన చేయండి

- నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ తన పుట్టినరోజు సందేశం



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హింసను విడనాడండని ,అహింసా మార్గంలో రాష్ట్రంలో సుపరిపాలన చేయాలని నూతనంగా భాద్యలు చేపట్టనున్న ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీని,జనసేన పార్టీని, బిజేపి ని నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెదేపా ఈ నెల 12 న ప్రమాణ స్వీకారం చేయనున్నా నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలఫలితాలు తరువాత ముందువున్న పరిపాలన నియంత పరిపాలన లాగా అహింసా మార్గంలో వెళ్లవద్దని ఈ నెల 11 న తమ పుట్టినరోజు సందర్భంగా హితవు సందేశం ఇచ్చారు. ఇంకా కొత్తపాలనప్రజల తీర్పును అందరంప్రమాణస్వీకారంకూడ జరగక ముందే, పోలీసులు ముందే అతిదారుణంజరుగుతుంటే ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూవుంటే ఒక గాంధీయసిద్ధాంతవాదిగా, అంబేద్కర్ వాదిగా, ప్రజాస్వామ్య రక్షకుడిగా, ఈ దారుణమైనహింసాఖాండను ఆపేదెలాగని సతమతమౌతున్నాను. ఆ దేవుడ్ని నేనుకోరుకుంటున్నాను. ఈ హింసని ఆపే శక్తి నాకివ్వమని, లేకుంటేనా జన్మదినమునందే, నాకు వర్ధంతి దినముగా కన్ను మూసేందు నాకు ఒక వరమివ్వమని వేడుకుంటున్నాను. అని నేడు జరుగుతున్నా హింసలు పట్ల అయన ఆవేదన వ్యక్తంచేశారు. తన ప్రయత్నంగా, మనరాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి,మరి పవన్ కళ్యాణ్ ని భారతీయ జనతా పార్టీని. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వాన్ని శిక్షించారు. వారి తప్పులు ఏదైనా వుంటేమీరు చట్టపరముగా కేసు నమోదుచేసి, చట్టపాలన చేపట్టాని, కక్షసాధింపులు సరికాదని, మీ కార్యకర్తలు గూండాలుగా నడుచుకోవడం ఆపాలన్నారు. కక్ష తీర్చుకొనేందుకు సమయం వృధా చేయకుండా మీ పరిపాలన గత పాలకుల ను ఆ హింసా దాడులు గుర్తు చేయకుండా మంచి మార్గంలో పాలన సాగుతోందనే నమ్మకం వల్ల ప్రజలు తిరుగులేని చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు.

# "లక్కీ అరేబియన్ మండి" రెస్టారెంట్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్,జూన్ 10 (వార్తాప్రభ)** – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర – కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలో మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇరాజ్, మహమ్మద్ రియాజ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "లక్కీ అరేబియన్ మండి" రెస్టారెంట్ ను సోమవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని భోజన ప్రియులకు అందించినపుడు వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, రాజు యాదవ్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాని ఇంటికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

- సన్మానించిన కాకాని అరుణ





**హనుమాన్ జంక్షన్, జూన్ 10(వార్తాప్రభ)** ప్రస్తుతం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనపై అవగాహన పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం రాత్రి హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రవచన కార్యక్రమానికి వచ్చిన ఆయన ముందుగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ గృహానికి విచ్చేశారు. తమ ఇంటికి విచ్చేసిన చాగంటి కి కాకాని అరుణ శాలువాతో సన్మానించి వెండితో తయారుచేయించిన వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను చాగంటి కోటేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో ప్రతి నెల వేంకటేశ్వర స్వామి , శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి సామూహిక వ్రతములు నిర్వహిస్తున్న కాకాని కుటుంబ సభ్యులకు అభినందనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, అధికారులు పాల్గొని చాగంటి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న చాగంటికి దేవాలయ ఇఓ కూచిపూడి శ్రీనివాస్, అర్చకులు మారేపల్లి సీతారామ చార్యులు, గొట్టిపాళ్ల శ్రీనివాసా చార్యులు, శృంగారం వెంకట రామశేషా చార్యులు , పవన్ తదితరులు స్వాగతం పలికారు. ఆయన చెప్పిన ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# వాహనాల తనిఖీ చేసిన ఎస్సై



**వలిగొండ:జూన్ 10(వార్తాప్రభ)** వాహనాల నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వలిగొండ ఎస్సై డి మహేందర్ సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో చిట్యాల,భువనగిరి రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ అటువంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్ ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. మొత్తం 100 వాహనాలు తనిఖీ చేసిన వాటిలో సరిగ్గా నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై 10 కేసులు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

# అక్రమ వైయస్సార్ పార్టీ కార్యాలయం స్వాధీనం చేసుకోండి - జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి!!!!

**మచిలీపట్నం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** కోట్ల రూపాయలు ఖరీదు చేసే ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మచిలీపట్నం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం భవనాన్ని తక్షణమే స్వాధీనం చేసుకుని భోగరాజు పట్టాభి సీతారామయ్య భవనంగా మార్పు చేయాలని కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ అన్నారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఏకపక్షంగా మచిలీపట్నం ఈడేపల్లిలో జిల్లా జడ్జి బంగ్లా ఎదురుగా నిర్మించిన ప్రారంభం కానీ వైయస్సార్ పార్టీ కార్యాలయం భవనాన్ని తక్షణమే జిల్లా కలెక్టర్ స్వాధీనం చేసుకుని భోగరాజు పట్టాభి సీతారామయ్య భవనంగా మార్పు చేయాలని కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ కోరారు సోమవారం మచిలీపట్నం లో విలేకరులతో మాట్లాడుతూ పాత్రికేయులకు రెండు సెంట్లు స్థలాన్ని అందజేయలేని గత ప్రభుత్వం ఏకపక్షంగా ఎకరానికి పైగా ఉన్న స్థలంలో అక్రమంగా నిర్మించిన వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం భవనాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వా అస్థిని కాపాడాలని బాలాజీ డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలతో నిర్మించిన టిడికో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయకుండా కాలయాపన చేసి కేవలం నెలల వ్యవధిలో ఏకపక్షంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వైఎస్ఆర్ పార్టీ కార్యాలయమును తక్షణమే స్వాధీనం చేసుకోవాలని,ప్రజల ఆస్తిని ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని బాలాజీ డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం ప్రారంభ రోజుల్లోనే పాత్రికేయులకు తక్షణమే ఇళ్ల స్థలాలను అందజేసి ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నీ బాలాజీ కోరారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య భవన నిర్మాణం కోసం మచిలీపట్నం ప్రజలకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చడంలో పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి శాసనసభ్యులు కొల్లు రవీంద్ర తక్షణమే స్పందించి ప్రజల యొక్క మన్ననలు పొందాలని బాలాజీ కోరారు.



# శ్రీ సాయి గణేష్ దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ లక్ష విరాళం



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో గల శ్రీ సాయి గణేష్ దేవాలయ పున నిర్మాణం పనులకు గాను తన వంతు సహాయంగా 1,00,000/- ఒక లక్ష రూపాయలను విరాళంగా దేవాలయం కమిటీకి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ సాయి గణేష్ దేవాలయ పునః నిర్మాణం పనులకు గాను తన వంతు సహాయంగా 1,00,000/- లక్ష రూపాయలు ఇవ్వడం జరిగినది అని , ఆలయ నిర్మాణం లో నన్ను భాగస్వామ్య చేయడం చాలా సంతోషంగా ఉంది అని, అదృష్టం గా బావిస్తున్నాను, ఆలయ నిర్మాణము పనులు త్వరితగతిన చేపట్టాలని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దేవాలయం కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,భార్గవ్ గౌడ్, రాంచందర్ మూర్తి,ఏడుకొండలు,హరి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించండి

**మున్సిపల్ అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి**





**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ)**: శేరిలింగంపల్లి నియోజకవర్గం,శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం,రాజీవ్ నగర్ కాలనీ,కేశవ నగర్,రాయదుర్గం,నల్లగండ్ల హుడా కాలనీ లో సీసీ రోడ్డు పరిష్కారానికి మార్గం చూపు వలసిందిగా కోరడం జరిగింది. ఈ మేరకు జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ కి వినతి పత్రం అందజేశారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మన్నే రమేష్,మొదలగు వారు పాల్గొన్నారు.

# వ్యాధి నివారణ చికిత్స కన్నా మిన్న

■ సివిల్ సర్జన్ డా.జి రాజు యాదవ్.



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ)**:ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణ చర్యలపై ముద్రించిన అవగాహన కరపత్రాన్ని డాక్టర్ జి.రాజు యాదవ్,సివిల్ సర్జన్ - జిల్లా వైద్యసేవల సమన్వయ కర్త వారి కార్యాలయమైన రంగారెడ్డి జిల్లా హాస్పిటల్, కొండాపూర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "వర్షాకాలంలో వాతావరణములో తేమ ఎక్కువగా ఉంటుంది. అందువలన బ్యాక్టీరియా, వైరస్ లు,ఫంగస్ మరియు దోమలు వృద్ధి చెందేందుకు అనువైన కాలం.వర్షాకాలంలో ఇమ్యునిటీ కొంత తగ్గి శరీరం బలహీన పడుతుంది. దీనివలన అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. వర్షాకాలంలో జలుబు,దగ్గు, గొంతులో కఫం,వైరల్ ఫివర్ లాంటి వాటి బారిన పడతారు. దీనికితోడు దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన అతిసారం,డెంగ్యూ, మలేరియా,మెదడువాపు లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయి.ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొనిన యెడల వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు. మానవులు అనారోగ్యం పాలు కావడానికి ప్రధానంగా మూడు కారణాలు.మనం తినే ఆహారం.త్రాగే నీరు.వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత" అని అన్నారు."వీలైనంత వరకు బయటి ఆహార పదార్థాలను ఉపయోగించడం మానాలి. మనం తినే ఆహారం తగు పాళ్ళలో ఉడికించి వేడివేడిగా తినాలి.ఐసు క్రీములు,కూల్ డ్రింక్స్ వంటి శీతల పానీయాలను ఇంట్లోనే తయారు చేసుకోవాలి.పండ్లు, కూరగాయలను శుభ్రం చేసిన తరువాతనే ఉపయోగించాలి. ఆహార పదార్థాలపై ఈగలు, బొద్దింకలు వాలకుండా చూసుకోవాలి.కాచి చల్లార్చిన మంచి నీరే తాగాలి.నిత్యము వ్యాయామం,మెడిటేషన్, యోగా,నడక వంటివి కనీసం నలభై నిమిషాలు చేయాలి. పౌష్టికాహారంతో పాటు తృణధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలి.అలానే ధూమపానం,మద్యపానము, మాదకద్రవ్యాలు మొదలైన వాటి వినియోగానికి దూరంగా ఉండటంతో పాటు వంట ఇంట్లో లభించే మసాలా దినుసులతో (ధనియాలు, లవంగ,యాలకులు,దాల్చిన చెక్క, మిరియాలు,జిలకర మరియు అల్లం లేదా శొంఠి) పొడిని తయారు చేసుకుని, వేడినీటిలో ఈ పొడిని చిటికెడు వేసుకుని ఉప్పు లేదా నిమ్మరసం కలుపుకొని పరగడపున ఈ కషాయం తీసుకుంటే ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించవచ్చును" అని తెలిపారు. "వ్యాధి నివారణ చికిత్స కన్నా మిన్న" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారబోయిన సదానంద యాదవ్,వాణి సాంబశివరావు,ధర్మసాగర్, బాలన్న,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న మహిళలు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కోసం "మీ సేవ"లో అప్లై చేసుకోండి.

**-బీసీ ఐక్య వేదిక నాయకులు భేరి పిలుపు**

**- బిసి ఐక్యవేదిక మహిళా సంఘం నూతన కమిటీ ఏర్పాటు.**



**హైదరాబాద్, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ వద్ద జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ నేత భేరీ రామచంద్ర యాదవ్ పాల్గొని మహిళా సంఘానికి మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ స్థలం లేని వారికి స్థలం కూడా ఇవ్వటానికి ప్రకటించారనీ, అందుకుగాను ఇల్లు లేని వారు, అర్హత ఉన్నవారు పేదలు డబల్ బెడ్ రూమ్ గురించి మీ సేవలో అప్లై చేసుకోవాలని మహిళలను కోరడం జరిగింది బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ మహిళలందరూ అర్హత ఉన్నవారు డబల్ బెడ్ రూమ్ కు అప్లై చేసుకోవాలని కోరారు అదేవిధంగా మండల ఆఫీసులో కలెక్టర్ ఆఫీసులో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మెమొరండం సమర్పించడానికి మీరందరూ సమాయత్వం కావాలని కోరారు. అదేవిధంగా బేరి రామచంద్ర యాదవ్ మీ యొక్క ఈ డబల్ బెడ్ రూమ్ విషయం జాగా లేని వాళ్లకు జాగాలు ఇప్పించే విషయంలో నా పూర్తి మద్దతు ఉంటుందని తెలుపడం జరిగింది. బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ తమ మాట్లాడుతూ పేదల కోసం ముందుండి సేవ చేస్తామని తెలుపడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ విషయమే కాకుండా పేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు అండగా ఉంటానని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మొదటగా స్వాగతం పలుకుతూ పేదల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మేము అండగా ఉంటామని బేరీ రామచందర్ యాదవ్, కుమార్ యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ లు పూర్తి మద్దతు తెలిపారు. శేరిలింగంపల్లి కార్యదర్శి రాజు మరియు మియాపూర్ మహిళా అధ్యక్షురాలు సరోజనమ్మ కార్యదర్శి వెంకటమ్మ ప్రసంగిస్తూ మహిళా సంఘం ఏర్పాటు చేసి పోరాటం చేద్దామని మండల్ కలెక్టర్ ఆఫీసులో కూడా మెమోరండం ఇద్దామని పేర్కొనడం జరిగింది.

**ప్రశాంత్ నగర్ మియాపూర్ మహిళా సంఘం ఏర్పాటు.** అధ్యక్షురాలుగా భవాని ని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఉపాధ్యక్షురాలుగా రుక్మిణి ని ప్రధాన కార్యదర్శిగా అరుణ ని, సంయుక్త కార్యదర్శిగా విజయలక్ష్మి ని, కార్యదర్శులుగా కృష్ణవేణి, అనిత, ప్రసన్న, మౌనిక లను ఎన్నుకోవడం జరిగింది. శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు యువజన సంఘం అధ్యక్షులు కుమారి యాదవ్, కార్యదర్శి రాజు, బీసీ ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలు సరోజినమ్మ, కార్యదర్శి వెంకటమ్మ, అభిమానులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొని ప్రశాంత్ కాలనీ మహిళా మణులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఎర్రబెల్లి నీ దారెటు?

■ పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరేషాన్ ■ కొండను తోవ్వి ఎలకను పట్టిన చందంగాపాలకుర్తిలో ఎర్రబెల్లి రాజకీయాలు ■ పాలకుర్తిలో రావు కు రాహు కాలమేనా? పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలపై పారని ఎర్రబెల్లి పాచికలు ■ ఎర్రబెల్లి దయాకర్ రావు వేషాలను పటాపంచలు చేసిన పార్లమెంటు ఎన్నికలు ■ అసెంబ్లీ ఎన్నికల్లోప్రజలు బుద్ధిచెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టిన పాలకుర్తిలో మరని ఎర్రబెల్లి తీరు ■ కొన్ని పత్రికలను పావుగా వాడుకొని ప్రత్యర్థి ఝాన్సీ రెడ్డి పై అసత్యాఆరోపణ చేయడమేపనిగా పెట్టుకున్నవైనం ■ ఎదురులేని నాయకుడు అనిచెప్పుకునే ఎర్రబెల్లికి సొంత పార్టీ నాయకులే. ■ పార్లమెంటు ఎన్నికల్లో పంగనామాలు పెట్టడంతో కల్వర పడుతున్నకారుపార్టీ కార్యకర్తలు

■ అవ్వ ఏడ్చిందని బిడ్డేడ్చిన చందంగా ఎర్రబెల్లి వ్యవహారాలు




**తొర్రూరు జూన్ 10(వార్తా ప్రభ )** పాలకుర్తి నియోజకవర్గం లో 2009 ఎన్నికల నుండి గత 15 ఏళ్లుగా పాలకుర్తిలో పాగా వేసి ఎదురులేని నాయకుడిని అంటూ బీరాలు పలికి ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 సంవత్సరాల వయసు ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ల చేతిలో 43 వేల పైచిలుకు ఓట్లతో చిత్తుచిత్తుగా ఓడిపోయి, మతిభ్రమించిన ఎర్రబెల్లి "కింద పడ్డ పై చేయి నాదే అన్నట్లుగా", హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం పై ఆమె రాజకీయాలపై దిక్కుమాలిన ఆరోపణలు చేస్తున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీనిబొందపెట్టిన పాలకుర్తిలో నియోజకవర్గంలో ఎర్రబెల్లి తీరు మారలేదని ప్రజలు బహాటంగా చర్చించుకుంటున్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో గత 15 ఏళుగా ప్రజలను వంచించి మోసగించి రాజకీయాలు చేసి, తనను నమ్ముకున్న కార్యకర్తలను కూడా నట్టేట్లో ముంచి, "ఉట్టికెగరలేనమ్మ ఆకాశానికి ఎగురుతానన్న చందంగా," కొన్ని పత్రికలను తన పావులుగా మార్చుకొని, ఝాన్సీ రెడ్డి , పాలకుర్తిలో ప్రజాదారణ కోల్పోయిందని, "కల్లు తాగిన కోతి ముళ్ళు తోక్కిన చందంగా," అసత్య ప్రచారాలను, ఎర్రబెల్లి చేస్తున్నాడని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ముచ్చటిస్తున్నారు. గత కొంతకాలంగా తనకు ఎదురు నిలబడే అభ్యర్థులు సమర్థులు కాని వారిని, ఆయా పార్టీల ఐకమైండ్లతో కుమ్మక్కై,"అసమర్థులకు టికెట్లు ఇప్పించి "ఏమీ లేని కాడ వెంపలి చెట్టే మహావృక్షమైన చందంగా"పాలకుర్తిలో పాగ వేశాడని స్థానిక నాయకులు కార్యకర్తలు చెప్పుకొస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఇదంతా ఒక భాగమైతే, పార్లమెంట్ ఎన్నికల తర్వాత, ఎర్రబెల్లి రాజకీయాలు పరేషాన్ గా మారాయి, నిన్నటి వరకు పార్లమెంటు ఎన్నికల తర్వాత ఏదైనా నిర్ణయం తీసుకుందామని కార్యకర్తలను నాయకులను మభ్యపెట్టి, వారిని ఏ పార్టీలో కూడా ఈమడకుండా "గుంటకాడి నక్కలాగా కాపలా కాసిన ఎర్రబెల్లి"దిక్కుతోచని స్థితిలో, ఏదారి దొరకక అయోమయంలో పడ్డారని విశ్వసనీయ సమాచారం. ఏదేమైనప్పటికీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఉంటే స్థానిక ఎన్నికల పరిస్థితి ఏ విధంగా ఉంటదో చెప్పనక్కరలేదు అంటున్నారు.ఇలాంటి నాయకుడి వెంట. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉంటే "కూట్లే రాయి తీయలేనోడు ఎట్లా రాయి తీస్తానన్న తీరుగా" నాయకుల కార్యకర్తల పరిస్థితి ఉందని సొంత పార్టీ నాయకులు చెప్పుకొస్తున్నారు. ఎర్రబెల్లికి పాలకుర్తి నియోజకవర్గం లో ఇంకేముంది, తట్ట బుట్ట సదురుకుని, వెళ్లాల్సిందే అని, స్థానికులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ఎర్రబెల్లి ప్రయాణం ఎటు అంటూ పాలకుర్తి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.?

# సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ




**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ)**:వివేకానంద నగర్ లోని బాల వికాస పాఠశాలలో చదువుతున్న చెవిటి,మూగ విద్యార్థులకు సహస్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన కంటి అద్దాలను విద్యార్థులకు అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సహస్ర స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం అని,సహస్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా చెవిటి,మూగ విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని,ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారు అని,చెవిటి,మూగ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపినారు అని,ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. అదేవిధంగా సమాజ హితం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమాజంకోసం ఎదో ఒక రూపంలో సేవ చేయాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఇప్పటి వరకు 130 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందచేయడం జరిగినది అని,1000 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది అని, ప్రభుత్వ సమాజ హితం పాటుపడుతున్న సహస్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాం అని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సహస్ర స్వచ్ఛంద సంస్థ.ప్రతినిధి కృష్ణ కిషోర్ మరియు మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,జిల్లా గణేష్,ఆంజనేయులు,బాబు మోహన్ మల్లేష్,స్వామి నాయక్,లక్పతి, శ్రావణి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీమంత్రి ఇంట విషాదం



**హైదరాబాద్, జూన్ 10: ( వార్త ప్రభ ప్రతినిధి )**మాజీ మంత్రి, సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆయన సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ యాదవ్ సికింద్రాబాద్ లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున మృతి చెందారు. గతంలో బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా తలసాని శంకర్ యాదవ్ పనిచేశారు. గ్రేటర్ హైదరాబాద్ లోని బీసీ,యాదవ సంఘీయుల అభిమానం శంకర్ యాదవ్ పొందారు.

# శ్రీనివాస్ రెడ్డికి ఆటా సత్కారం




**హైదరాబాద్, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**అమెరికాలోని అట్లాంటాలో జరుగుతున్న ఆటా-2024 వేడుకల్లో నిన్న రాత్రి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా సత్కారం.

# తెలంగాణను గ్లోబల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం-మంత్రి జూపల్లి

హైదరాబాద్,**జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**: ప్రకృతి రమణీయతకు ప్రతీకగా నిలిచే తెలంగాణ ను డెస్టినేషన్ వెడ్డింగ్ సెంటర్ గా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం బేగంపేట లోని హొటల్ హరిత ప్లాజాలో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆద్వర్యంలో 3వ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వివాహ వేడుకలకు గమ్యస్థానంగా ఉన్నప్పటికి హైదరాబాద్, దాని చుట్టు పక్కలా ఫంక్షన్ హాల్స్, కన్వేషన్ సెంటర్లు, రిసార్టుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌కు ఆవల ఎన్నో సుందరమైన ప్రదేశాలు, పుష్కలమైన వనరులు ఉన్నాయని, చారిత్రక ప్రాముఖ్యత, పచ్చని కొండల నడుమ ఉన్న సాగర్ తీరం డెస్టినేషన్ వెడ్డింగ్ కు అనువైన ప్రాంతమని, అదేవిధంగా కృష్ణా నదీ తీరాన కొల్లాపూర్ లోని సోమశిల బ్యాక్ వాటర్ కూడా అద్భుతమైన కేంద్రమని, ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతోప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మెడికల్ టూరిజం, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం సహా వివిధ టూరిజం రంగాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు. డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ప్రోత్సహించడానికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పెట్టుబడిదారులను ఆకర్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధితో ఆదాయం పెరగడంతో పాటు యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను లభిస్తాయని అన్నారు. డెస్టినేషన్ వెడ్డింగ్ హాబ్ గా, పర్యాటక రంగానికి ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణ స్థానాన్ని మరింత పటిష్టం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ రమేష్ నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ కె. నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, కన్వీనర్ శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ కన్వీనర్ రామ్ కె ముప్పన, టీ సీ ఈ ఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కో-కన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, డాక్టర్ సౌరభ్ సురేఖ, సుధాకర్ యరబడి, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ బెస్ట్ లీడర్ ప్రధాని మోడీ!!

**-దేశాభివృద్ధికి మద్దతు ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు**

**-సోమారపు లావణ్య అరుణ్ కుమార్, బీజేపీ నాయకురాలు**

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**వరల్డ్ బెస్ట్ లీడర్ ప్రధాని మోడీ అని కొనియాడారు రామగుండం బిజెపి మహిళా



నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి ప్రజలందరూ ఓటుతో మద్దతు తెలపడం శుభ పరిణామం అని తెలియజేస్తూ బాణాసంచా కాల్చి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇచ్చి రాష్ట్రంపై మోడీకి ఉన్న ప్రేమను చెప్పకనే చెప్పారని అన్నారు. మోడీ 3.0 ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. వేడుకలలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మిత్రులకు బీజేపీ విదిలించిందెంత ?

బీజేపీ అంటే తాను అతి పెద్ద జాతీయ పార్టీ అన్న భావంతో ఉంది. సీట్లు తగ్గినా కూడా అదే తీరుని కనబరుస్తోంది అన్నది మంత్రి వర్గ ప్రమాణం లోనే తేలిపోయింది. ఏదో ఇచ్చినట్లుగా మిత్రులకు కొన్ని మంత్రి పదవులు అలా విదిలించింది అని అంటున్నారు నిజానికి మిత్రులు లేకపోతే బీజేపీ బండి కదిలేదే లేదు.కానీ మొత్తం 72 మంది మంత్రులతో మోడీ జంబో కేబినెట్ ని ఏర్పాటు చేస్తే ఎన్డీయే మిత్రులు అందరికీ కలుపి దక్కినవి పట్టుమని పదకొండు పదవులు మాత్రమే. మిగిలినవి అన్నీ బీజేపీ ఖాతాలోకే పోయాయి ఇక ఇందులో కూడా కేబినెట్ ర్యాంక్ పదవులు దక్కించుకున్న వారు ముగ్గురు నలుగురు తప్ప ఎవరూ కారు. ఆ ఏడెనిమిది మందికీ సహాయ మంత్రి పదవుకే దక్కాయి. మరి బీజేపీతో కలసి వెళ్ళినందుకు వచ్చిన లాభమేంటి అన్నది చూడాల్సి ఉంది. కర్నాటకలో కేవలం రెండు ఎంపీ సీట్లు మాత్రమే గెలిచిన కుమారస్వామికి ఒక కేబినెట్ బెర్త్ ఇచ్చారు.అదే 16 మంది ఎంపీలు గెలిచిన టీడీపీకి కూడా ఒక్కటే కేబినెట్ పదవి ఇచ్చారు. కాకపోతే మరోటి సహాయ మంత్రి పదవి దక్కింది. ఇక రెండు ఎంపీ సీట్లు దక్కిన జనసేనకు ఒక్కటైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదో తెలియదు అంటున్నారు.మరో వైపు చూస్తే బీజేపీ కీలక శాఖలను తన దగ్గరే అట్టేబెట్టుకుంది. మిత్రులను బీజేపీ ఎలా లైట్ తీసుకుంటుందో చూడాలీ అంటే మహారాష్ట్ర ఉదంతం చూడాలి. ఒకనాడు కేబినెట్ మంత్రిగా చేసిన ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కి ఈసారి సహాయ మంత్రి ఇస్తామని చెప్పింది బీజేపీ. ఆయన వద్దు అంటే ఓకే అని మిన్నకుంది. అంటే తాము ఇచ్చిన పదవులే తీసుకోవాలి అన్న థియరీ ఏదో అప్లై అవుతోంది అన్న మాట.మరి మెజారిటీ లేకపోయినా బీజేపీ పంతమే నెగ్గుతున్నపుడు మిత్రులకు కేవలం మొక్కుబడిగా పదవులు ఇస్తున్నపుడు బీజేపీతో ఉంటే ఏమి బాగుపడతారు, ఏమి నిధులు వస్తాయన్నది ఏపీ వంటి రాష్ట్రాలు ఆలోచన చేయాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు కాబట్టి కొన్నాళ్ళు ఓపిక పట్టి చూడాల్సి ఉంది.అయితే బీజేపీ మంత్రివర్గం కూర్పు సింహభాగం ఆ పార్టీ తీసుకోవడం వంటివి చూస్తే రాష్ట్రాల డిమాండ్లు ఏవీ తీర్చే ధోరణి అయితే కనిపించడం లేదు అనే అంటున్నారు. ఒక్కసారి గద్దెనెక్కితే మెజారిటీ ఎలా సంపాదించాలో బీజేపీకి బాగా తెలుసు అని విపక్షాలు అంటున్నాయి. అందువల్ల మిత్రపక్షాలతో పాటు ఏ పార్టీకి చెందకుండా తటస్థంగా ఉన్న వైసీపీ బిజూ జనతాదళ్ వంటి పార్టీలు అలెర్ట్ కావాల్సిందే.

## అక్షర యోధుడు రామోజీ కి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు అశ్రునివాళి



**గుంటూరు,జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం అత్యంత బాధాకరమని, పత్రికా రంగంలో చెరగని ముద్ర వేసిన అక్షర యోధుడు రామోజీరావు మరణం తీరని లోటని పలువురు జర్నలిస్టు మిత్రులు పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మీరా అధ్యక్షతన గుంటూరు బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ కార్యాలయంలో జర్నలిస్టు మిత్రులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి, పత్రిక, మీడియా వివిధ రంగాల్లో తనదైన శైలిలో రాణించి అసమాన్య విజయాలు సాధించి ఎందరో జర్నలిస్టులకు మార్గదర్శకులు అయ్యారని, రామోజీరావు జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జర్నలిస్టులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, ఐజేయు సభ్యులు ఓ మార్కండేయులు, సీనియర్ జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే నాయకులు నిమ్మరాజు చలపతిరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు సునీల్ సందీప్, ఉపాధ్యక్షులు జొన్న రాజేష్ ,కోశాధికారి ఫణీంద్ర కుమార్, డాక్టర్ సేవకుమార్, పటాన్ ఆసిఫ్ ఖాన్, షేక్ రాజా సాహెబ్ పి శ్రీనివాసరావు, షేక్ మొగలయ్య , ఎస్ ఎండి షరీఫ్,పరస్యం నాయక్ , కోడి రెక్క కోటి రత్నం, ఎం సుబ్బారావు, బి సాంబశివరావు, ఎస్ జీవన్, లూర్దు రాజు, చెరుకూరి సుబ్బారావు, రామకృష్ణారెడ్డి, రాంప్రసాద్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి



**విజయవాడ జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి దేశానికి తీరని లోటని పలువురు వక్తలు నివాళులర్పించారు. శనివారం సాయంత్రం అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు వేముల వెంకట్రావు ఆధ్వర్యంలో ఈనాడు అధినేత రామోజీరావుకి ఘన నివాళులర్పించిన కార్యక్రమం వాగు సెంటర్లోని వారి ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్మన్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రామోజీరావు బిజినెస్ పరంగా ఎంతో మందిని తీర్చిదిద్దారని కొనియాడారు.ఒక మంచి రంగంలో ఒక క్రమశిక్షణ గల ఈనాడు సంస్థ, ఈటీవీ , ప్రియా పికిల్స్ ,సినిమా రంగంలో నిర్మాతగా, ప్రపంచంలోనే అత్యున్నతమైన రామోజీ ఫిలిం సిటీని ఏర్పాటు చేసిన మహనీయుడని అన్నారు. ఎంతోమంది కళాకారులను తయారుచేసిన గొప్ప మనసున్నటువంటి వ్యక్తి రామోజీరావు పరమపదించడం చాలా బాధాకరమని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ప్రముఖులు ఎన్వి రావు, సూర్యారావు , బలివాడ శివకుమార్ పట్నాయక్, భోగవల్లి శ్రీధర్, బాయన శేఖర్ బాబు , నమ్మి అప్పారావు, రాజగిరి సోమేశ్వరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొని రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో కృష్ణా జిల్లా పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు - జిల్లా ఎస్పీ

**మచిలీపట్నం, జూన్ 10: (వార్త ప్రభ ప్రతినిధి )**ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి, ఐటీ పార్క్ వద్ద నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఇతర రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు, అధికారులు హాజరవుతున్న సందర్భంగా, వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా, వారి రవాణాకు అంతరాయం ఏర్పడకుండా, పలు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను జిల్లా పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రజలు ఈ ట్రాఫిక్ మళ్లింపులను దృష్టిలో ఉంచుకొని, మీ యొక్క ప్రయాణాలు నిర్ణయించుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఒక పత్రికా ప్రకటన లో తెలియజేశారు.

**ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు**

విశాఖ పట్నం నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలను

1 .కత్తిపూడి నుండి జాతీయ రహదారి 216 మీదుగా ఒంగోలు వైపు.

2 . విశాఖపట్నం నుండి చెన్నై వెళ్లి వచ్చే వాహనాలను కత్తిపూడి నుండి ఒంగోలు వైపు మళ్లించడం జరిగింది.

చెన్నై నుండి విశాఖపట్నం వైపు వచ్చు వాహనాలు

1 .ఒంగోలు నుండి రేపల్లె మీదుగా వయ మచిలీపట్నం – లోసర్ బ్రిడ్జి – నరసాపురం – అమలాపురం – కాకినాడ – కత్తిపూడి మీదుగా విశాఖపట్నం వైపు మరలించడం జరిగింది.

2 . బుడంపాడు నుండి తెనాలి – పులిగడ్డ – మచిలీపట్నం – లోసర్ బ్రిడ్జి – నర్సాపురం – కాకినాడ – కత్తిపూడి వైపు మళ్లింపు.

విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలనులిబి

1 . గామన బ్రిడ్జి – దేవరపల్లి – జంగారెడ్డిగూడెం – అశ్వరావుపేట – ఖమ్మం మీదుగా హైదరాబాద్

2 . భీమడోలు – ద్వారకాతిరుమల – కామవరపుకోట – చింతలపూడి నుండి ఖమ్మం వైపు

3 . ఏలూరు బైపాస్ నుండి – జంగారెడ్డిగూడెం మీదుగా అశ్వరావుపేట – ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు.

4 . ఏలూరు బైపాస్ – చింతలపూడి నుండి సత్తుపల్లి మీదుగా.

5 . హనుమాన్ జంక్షన్ – నూజివీడు, మైలవరం – ఇబ్రహీంపట్నం – నందిగామ మీదుగా హైదరాబాద్ వైపు మళ్లింపు

హైదరాబాద్ నుండి విశాఖపట్నం వచ్చు వాహనాలను

1) నందిగామ – మధిర – వైరా – సత్తుపల్లి – అశ్వరావుపేట – జంగారెడ్డిగూడెం – దేవరపల్లి – గామన బ్రిడ్జి మీదుగా విశాఖపట్నం వైపు

2) ఇబ్రహీంపట్నం – మైలవరం – నూజివీడు – హనుమాన్ జంక్షన్ నుండి ఏలూరు బైపాస్ మీదుగా విశాఖపట్నం వైపు.

3) రామవరప్పాడు – నున్న – పాముల కాలువ – వెలగలేరు – జి.కొండూరు – మైలవరం – నూజివీడు – హనుమాన్ జంక్షన్ – ఏలూరు బైపాస్ మీదుగా విశాఖపట్నం వైపు.

4) విజయవాడ నుండి ఎనికేపాడు మీదుగా 100 అడుగుల రోడ్డు – తాడిగడప – కంకిపాడు – పామర్రు – గుడివాడ నుండి భీమవరం వైపు

పైన తెలిపిన ట్రాఫిక్ మళ్లింపును ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని మీయొక్క ప్రయాణాలను కొనసాగించాలని. అలాగే పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రాజధాని ప్రాంతంలో సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పర్యటన



**అమరావతి,జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి )**అమరావతి రాజధాని ప్రాంతంలో ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈనెల 12 న కొత్త ప్రభుత్వం కొలువు దీరనున్న నేపథ్యంలో సిఎస్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. గత చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధానిని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టగా గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఐదేళ్ళుగా రాజధాని ప్రాంతంలో నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ప్రస్తుతం మరలా అపనులన్నీ శర వేగంగా పున:ప్రారంభం అయ్యేందుకు అవకాశం ఉన్నందున సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చార్జి తీసుకున్న రెండు రోజుల్లోనే రాజధాని ప్రాంతంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా రాజధాని ప్రాంతంలో 83 జెసిబిలు, టిప్పర్లు వంటి యంత్రాలతో రాజధాని శంఖు స్థాపన ప్రాంతంలోను,సీడ్ యాక్సిస్ రహదారి,కరకట్ట రహదారి సహా ఇతర మాస్టర్ ప్లాన్ లోని ప్రధాన రహదారులు వెంబడి చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహించడం,తుప్పలు తొలగించడం,విద్యుత్ దీపాల పునరుద్ధరణ వంటి పనులను సిఆర్డిఏ అధికారులు చేపట్టారు. ఈనెల 12 న నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని నిర్మాణాన్ని శరవేగంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్న నేపథ్యంలో సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పర్యటన నిర్వహించారు. గతంలో 2014లో అమరావతి రాజధానికి శంఖుస్థాపన జరిగిన సమయంలో ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన,వీ పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ గా ఉండడంతో ఆయనకు రాజధాని నిర్మాణానికి సంబంధించిన పనులపై పూర్తి అవగాహన ఉంది. సిఎస్ పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో అసంపూర్తి నిర్మాణ పనులతో మధ్యలో ఆగిపోయిన వివిధ భవన నిర్మాణాలను పరిశీలించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి సంబంధించి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయుని పాలెంలోని సిఆర్డిఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు.తదుపరి అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎంఎల్ఏల క్వార్టర్లు,ఎపి ఎన్జిఓ ఉద్యోగుల నివాస భవన సముదాయాలను సిఎస్ పరిశీలించారు.అలాగే 10 ఎంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,హేపీ నెస్ట్ వంటి నిర్మాణాలను సిఎస్ పరిశీలించారు. అదే విధంగా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న హైకోర్టు అదనపు భవన సముదాయాన్ని కూడా సిఎస్ పరిశీలించారు. అనంతరం నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని ప్రాంతంలో పనులను శరవేగంగా ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలనే దానిపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతో చర్చించారు. ఈపర్యటనలో సిఎస్ తో పాటు సిఆర్డిఏ కమీషనర్ వివేక్ యాదవ్,అదనపు కమీషనర్, ఎస్ఇ తదితర ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



## అగాపే ఆశిబాబు వ్యక్తిగత వితరణతో వృద్ధురాలికి వీల్ చైర్ అందుచేత



**విజయవాడ, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి )**అనారోగ్యం తో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న 85 ఏళ్ల వృద్ధురాలికి అగాపే సంస్థ వ్యవస్థాపకులు బిరుదుగడ్డ ఆశిబాబు ఆర్థిక సహకారంతో వీల్ చైర్ అందచేసారు. సోమవారం పట్టణంలోని సూరపరాజు కాలనీ అగాపే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బిరుదుగడ్డ ఆశిబాబు ఇంటి వద్ద విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుట్లగట్లగూడెం గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు పారేపల్లి బసవమ్మకు ఇరవైవేల విలువైన వీల్ చైర్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత బిరుదుగడ్ల అశిబాబు మాట్లాడుతూ డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా ద్వారా వృద్ధురాలి దీన పరిస్థితి తన దృష్టికి రావడంతో వెంటనే వీల్ చైర్ సమకూర్చడం జరిగిందని తెలిపారు. సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సేవలో ఆశిబాబు వ్యక్తిగత వితరణ, దాతల తోడ్పాటుతో గత 30 సంవత్సరాలుగా విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న ఉచిత సేవ ఆదర్శనీయమన్నారు.దీనికి ఆశిబాబు తల్లి కాంతమ్మ, కుటుంబ సభ్యులు మణికుమారి, భానుప్రకష్,ల సహకారం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎల్ శ్రీనివాస్, కార్యదర్శి పఠాన్ బాజీ, సహాయ కార్యదర్శి చల్లా రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘన నివాళులు



**విజయవాడ:జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** పద్మ విభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి దేశానికి , రాష్ట్రానికి తీరని లోటని తెలుగుదేశం 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ నివాళు లర్పించారు. ఆదివారం 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో రామోజీకి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన జీవితాంతం వరకు రామోజీరావు నిలబడ్డారని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో రామోజీరావు పాత్ర ఎనలేని అన్నారు. పత్రికా రంగంలో ఆయన కృషి ఎంతో గొప్పదని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, టిఎన్టిసి పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు హనుమంతరావు ,జిల్లా రజక సంఘ అధ్యక్షులు ముదిగొండ శివ,పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి మొవ్వ విజయ, సీనియర్ నాయకులు కామా దేవరాజు, జిల్లా మైనార్టీ నాయకులు రెహమాన్ , ఉంగరాల సత్యనారాయణ, గజపతి, సుబ్రహ్మణ్యేశ్వరావు, కేశన రమేష్, సీతచంద్రశేఖర్, నజ్జు, ఆలీ, సల్మాన్, జస్వంత్, కరుణ కుమార్, జయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈలో ఏపీకి ఆలిండియా 8వ ర్యాంకు

### ఫిట్జీలో విద్యార్థుల సందడి




**విజయవాడ జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** ఓపెన్ కేటగిరీలో జేఈఈ అడ్వాన్స్డ్ 2024 ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ కు ఆలిండియా 8వ ర్యాంక్ వరించింది. ఈ సందర్భంగా పిట్జీ క్యాంపస్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ పిన్నెపు రమేష్ బాబు వివరాలను వెల్లడించారు. తమ కళాశాల విద్యార్థి కోడూరు తేజేశ్వర్ జేఈఈ ఫలితాల్లో ఆలిండియా 8వ ర్యాంక్ సాధించడం గర్వకారణం అని కొనియాడారు. ఈ ఫలితాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు మొదటి ర్యాంకు రావడం శుభపరిణామని సంతోషం వ్యక్తం చేశారు.దాదాపుగా 300మందికి పైగా విద్యార్థులు ఈ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి ఐఐటీలో ప్రవేశం పొందారని తెలిపారు. ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కూడా తమ విద్యార్థులు 100శాతం విజయం సాధించారని తెలిపారు. భవిష్యత్తు తరాలు విద్యార్థులకు ఈ విజయాలు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో పాటు ప్రత్యేకమైన దృష్టి ఉత్తమశిక్షణ విద్యార్థులకు అందించి ప్రపంచ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు , అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థి తేజేశ్వర్ మాట్లాడుతూ తమది సామాన్యమైన కుటుంబమని తమ కళాశాల కృషితో ఆలిండియా 8వ ర్యాంకు సాధించడం నాకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రత్యేకమైన విద్యాబోధన విధానంతో పాటు శారీరక మానసిక, శారీరకంగాను చైతన్య పరుస్తూ విద్యను దించడంతో ఈ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా క్యాంపస్ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి , బాణసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లమన్నాడు నాగవరం గ్రామాల్లో చైర్మన్ చలసాని పర్యటన



**పెడన జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు పాలశీతల కేంద్రం పరిధిలోని నాగవరం వడ్లమన్నాడు గ్రామాల్లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం పర్యటించారు. పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘముల నందు పాడి రైతు సంక్షేమం మన మతం అలుపెరగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా పాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మాట్లాడుతూ యూనియన్ పాడి రైతులకు అందించే ధర వ్యత్యాసం కళ్యాణమస్తు క్షీరభంధుప్రతిభా ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి పాడి పశువులకు అందించే పశు భీమా డీ వార్మింగ్ పశు దాణా కాల్షియం మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలియజేశారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్ లో ఎక్కువ పాల చార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా పాలకవర్గ సభ్యులు వి బి కే వి సుబ్బారావు గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ నాగవరం మరియు వడ్లమన్నాడుసంఘ అధ్యక్షులు మోదుగమూడి మంగారావు తోట సుబ్రహ్మణ్యం సూపర్ వైజర్ పెయ్యేటి బసవ రాజ కుమార్ వేతన కార్యదర్శి మున్నా కొండ సంఘ పాలక వర్గ సభ్యులు మరియు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు

## ఈనెల 29న ధర్మవరంలో జాతీయ లోక్ అదాలత్

**ధర్మవరం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ధర్మవరం పట్టణంలో ఈనెల 29వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ధర్మవరం కోర్టు ప్రాంగణంలో ఈనెల 29న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పోలీసులు లాయర్లు అందరూ హాజరు అవ్వాలని సూచించారు.

# అమ్మవారిని విశేషముగా దర్శించుకుంటున్న భక్తులు



**విజయవాడ జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం అమ్మవారి దర్శనార్థం విశేషముగా విచ్చేసిన భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న ఆలయ ఈవో కె ఎస్ రామరావు. రద్దీ రోజురోజుకు పెరుగుచున్నందున ఆలయ కార్యాలయం సిబ్బందికి కూడా రద్దీ ని అనుసరించి, శుక్ర, శని, ఆదివారములు మరియు ప్రత్యేక రోజులలో రద్దీ క్రమబద్ధీకరణకు ప్రత్యేక విధులు కేటాయించారు. వేసవి సందర్భంగా దేవస్థానం నందు ప్రతిరోజూ మధ్యాహ్నం మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహెూమం, శాంతికళ్యాణం, ఇతర సేవల యందు విశేషముగా పాల్గొని, అమ్మవారిని, స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

# న్యాయం గెలిచింది

## లక్ష్మీనరసింహాకాలనీలో వివాదస్పద ( కబ్జా) భూమిలో ఆక్రమ కట్టడం కూల్చివేత



**మంగళగిరి, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**మంగళగిరి పట్టణానికి చెందిన కుంచాల వెంకటేశ్వర్లుకు చెందిన సర్వే నెం. 142లో 46 సెంట్ల భూమిని 16.4.1984 న మంగళగిరి పట్టణానికి చెందిన చింతక్రింది సూర్యనారాయణ కొనుగోలు చేశారు. దీనిపై కుంచాల వెంకటేశ్వర్లు మనువడు కుంచాల కృష్ణ కిషోర్ ఓ డాక్యుమెంట్ ఆధారంగా 44 సెంట్ల భూమిని వారసత్వంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, మంగళగిరి తహాశీల్దార్ కార్యాలయంలో పాస్ పుస్తకాలు తీసుకున్నారు. దీనిపై చింతక్రింది సూర్యనారాయణ పోరాటం ఫలితంగా అప్పటి గుంటూరు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కుంచాల కృష్ణ కిషోర్ పాస్ పుస్తకాలను రద్దు పరిచి, రెవెన్యూ రికార్డులలో పేర్లు తొలగించారు. నిజమైన హాక్కు దారుడైన చింతక్రింది సూర్యనారాయణ వద్ద నుండి మంగళగిరి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు 2017 సంవత్సరం లో 34 సెంట్ల భూమిని కోనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ పక్రియ అనంతరం పోతినేని శ్రీనివాసరావు రెవెన్యూ రికార్డులలో తన పేరు నమోదు చేయించుకుని పాస్ పుస్తకాలు పోందారు. ల్యాండ్ కన్వెన్షన్ చేయించుకుని మున్సిపల్ టాక్స్ కడుతూ, సీఆర్డీయే అప్రూవల్ పోందారు. కాలక్రమంలో కుంచాల కృష్ణ కిషోర్ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత (2022)లో 100 మందితో గుండాయిజంగా స్థలంలోకి వచ్చారు. దౌర్జన్యంగా స్థలం ఆక్రమించుకున్నారు. దీనిపై పట్టణ పోలీస్ స్టేషన్ లో పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కుల సంఘం బోర్డు పెట్టుకుని పోతినేని శ్రీనివారావుపై తప్పుడు ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చి నెలలో మాజీ ఎమ్మెల్యే ఆర్కే చేతుల మీదుగా భవన భూమి పూజా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఏవిధమైన హాక్కులు లేకుండా తన భూమిలో ఆక్రమ భవనం నిర్మిస్తున్నారని మంగళగిరి తాడేపల్లి నగర పాల సంస్థ అధికారులకు పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. దీనిపై కార్పొరేషన్ అధికారులు కృష్ణకిషోర్ కు నోటీసులు జారీ చేశారు. పోలీసులు పహారాలో సోమవారం ఉదయం ఆక్రమ కట్టాడాన్ని కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు.

# వైఎస్ జగన్ కు నారా లోకేశ్ వార్నింగ్



**విజయవాడ, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**వైఎస్ జగన్ ఓడిపోయినా రక్తచరిత్ర రాస్తూనే ఉన్నాడని టిడిపి నేత నారా లోకేశ్ మండిపడ్డారు. 'కర్నూలు జిల్లా బొమ్మిరెడ్డిపల్లెకు చెందిన టి.డి.పి. నేత గౌరీనాథ్ చౌదరిని దారుణంగా హత్య చేయించారు. ఫ్యాక్షన్ పాలన వద్దని జనం ఛీకొట్టినా, బాబాయ్ ని చంపినట్లే జనాన్ని చంపుతూ ఉన్నాడు జగన్ రెడ్డి. హత్యా రాజకీయాలు ఇకనైనా ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి' అని హెచ్చరించారు. నిందితులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# విద్యుత్ షాక్ తో అన్నదమ్ములు మృతి



**గిద్దలూరు,జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ప్రకాశం జిల్లా గిద్దలూరు లో సోమవారం విషాదం చోటుచేసుకుంది. ఓ శుభకార్యానికి ఆటోలో సప్లయర్స్ సామాన్లు తరలించి తిరిగి తీసుకు వెళుతున్న క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ నీటి మోటర్ వైర్లు ఆటోకు తాకి విద్యుత్ సరఫరా కావడంతో ఆటలో ఉన్న అన్నదమ్ములు శీలం లోహిత్ (18) శీలం సాయి (16) అక్కడికక్కడే మృతి చెందారు. మొదట కుటుంబ సభ్యులు అన్నదమ్ములను ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు కానీ అప్పటికి ఇద్దరు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ

## విభిన్న అంశాలలో వారం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు




**అమరావతి:జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ, సాంకేతిక విద్యా శిక్షణామండలి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ నోడల్ కేంద్రం నందు ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్ (పి.ఎల్.సి.)" ప్రోగ్రామింగ్ నందు వారం రోజులపాటు నిర్వహించనున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ సంయుక్త సంచాలకులు వెలగా పద్మారావు సోమవారం ప్రారంభించారు. పద్మారావు మాట్లడుతూ పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఈ కార్యక్రమము దోహదపడుతుందన్నారు. సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ఈ కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి క్రమం తప్పకుండా శిక్షణ కొనసాగేలా కార్యాచరణ రూపొందించారని వివరించారు. అధునాతన సాంకేతికతతో కూడిన ల్యాబ్స్ అందుబాటులో ఉండటం వల్ల వివిఐటి కళాశాలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపయోగకరమైన ఈ కార్యక్రమం వివిఐటిలో జరగటం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులకు ఆటోమేషన్, పి.ఎల్.సి ప్రోగ్రామింగ్, ట్యాగ్స్, టైమర్స్, ఆర్గనైజేషన్ బ్లాక్స్, డేటా బ్లాక్స్, పి.ఎల్.సి సంభధిత అధునాతన సాంకేతిక అంశాలలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ అధ్వర్యంలో శిక్షణను అందించనున్నారు. 15వ తేదీ వరకు నిర్వహిచనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్ని కళాశాలలకు చెందిన ఎలక్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన అధ్యపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిఐటి కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి, ఎస్ బి.టి.ఈ.టి కార్యదర్శి కె.వి. రమణబాబు, ఎన్.ఐ.టీ.టీ.టీ.ఆర్, చెన్నై ప్రొఫెసర్ జి.ఏరాతి, ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్స్ కె. విజయభాస్కర్, డాక్టర్ ఎమ్.ఏ.వి రామకృష్ణ, డాక్టర్ బికల్యణ్, ఓ.ఎస్.డి డాక్టర్ బి.నాగేశ్వరరావు, ఏ.బి.వి సుబ్బారెడ్డి, ఎస్.బి.ఈ.టీ సహకార్యదర్శులు డాక్టర్ జానకిరామయ్య, జి.వి.వి. సత్యన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

# రామోజీ మరణం పత్రిక రంగానికి తీరనిలోటు...

■ పాత్రికేయులకు దారి దీపం రామోజీరావు ■ వైఫల్యాలను విజయాలు గా మార్చుకున్న గొప్ప దీరుడు. ■ భవిష్యత్ తరాలకు దార్శనికుడు

**విజయవాడ, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు,అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి.మురళికృష్ణనాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ మృతి పై ఏపీ జేఏసీ అమరావతి ఆదివారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు.రామోజీరావు అతి సామాన్య కుటుంబంలో పుట్టి తన నిరంతర శ్రమ,కృషి, పట్టుదలతో,అనితర ప్రతిభతో పత్రిక రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న గొప్ప మనిషి యని ఆయన నేటి యూవతరాని ఆదర్శప్రాయుడు అని వారు కొనియాడారు. ఈ సమాజంలో మరుగున పడిన మారుమూల ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి మహెూన్నత వ్యక్తిత్వం గల మనుషులను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు,అతి సామాన్యమైన మనుషులను సైతం,తన మీడియా ద్వారా వెలుగులోకి తేవడం, మారుమూల కుగ్రామాల్లోని సమస్యలు సైతం ప్రభుత్వాలకు, బాహ్య ప్రపంచానికి చాటి చెప్పడం విజయవంతంగా నిర్వహించారని అని గుర్తు చేశారు.రామోజీరావు గారి సేవలు మరువలేనివని, సమాజం మీద చెరగని ముద్ర వేసుకున్నారు.రామోజీ ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూన్నట్లును, అలాగే ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి తరుపున ప్రకటిస్తున్నామని తెలిపారు.

# రామోజీరావు మరణం తెలుగుజాతికి తీరనిలోటు

■ తే. దే పా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



**విజయవాడ, జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ఈనాడు సంస్థల అధినేత పద్మవిభూషణ్ రామోజీరావు మరణం అత్యంత బాధాకరం అని మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ అన్నారు ఉయ్యూరులోనీ వై వి బి కార్యాలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం వారు మాట్లాడుతూ ..రామోజీరావు తెలుగు జాతి కి ఒక వెలుగు దివిటి లాగా ,నిరంకుశ పాలకులపై తన ఈనాడు పత్రిక ఈటీవీ ద్వారా ప్రజలను చైతన్య పరిచారని కొనియాడారు,ఈ సందర్భంగా రాజేంద్రప్రాద్ మాట్లాడుతూ రామోజీరావు తో నాకు సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉందని సారా వ్యతిరేక,మధ్య వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహించి రామోజీరావు దిశానిర్దేశం చేశారన్నారు, కృష్ణా జిల్లా సారా వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడిగా నేను ఉద్యమాలు చేస్తున్నప్పుడు/1994, అక్టోబర్ 24 న ఉయ్యూరులో నిర్వహించిన మద్య వ్యతిరేక సదస్సుకు ముఖ్య అతిథిగారామోజీరావు హాజరై ప్రసంగించారు, ఈ సదస్సుకు ఉద్యమ నాయకులు వావిలాల గోపాల కృష్ణయ్య ,మల్లు స్వరాజ్యం తదితర నాయకులు పాల్గొన్న ఆ సదస్సులో రామోజీరావు చేసిన ప్రసంగం రెండోదశ మద్య వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికింది అన్నారు.రామోజీరావు జీవితం ఈనాటి యువతకు ఆదర్శం అని అన్నారు,తెలుగు జాతి ఉన్నంతవరకు రామోజీరావు పేరు చిరస్థాయిగా నిలిచి పోతుందనీ రాజేంద్ర ప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటీ ఫణి,కౌన్సిలర్ పాల్యాల శ్రీను,టీడీపి నాయకులుబూరెల నరేష్,షఫీ,గఫూర్, నేరుశుభాలకృష్ణ,శోభన్,వెంకట్,నరసింహారావు,లీల,సలీం తదితర నాయకులు పాల్గొన్నారు..




# బిజెపి విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ



**విస్సన్నపేట జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు బిజెపి శ్రేణులు విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రధాన కూడళ్ల వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు మాట్లాడుతూ మమ్మల్ని నమ్మి గెలిపించి కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి సహకరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు .తిరువూరు నియోజకవర్గ నిజమైన అభివృద్ధిని ఎన్డీఏ కూటమి పరిచయం చేస్తుందని ఇక్కడి సమస్యలను పరిష్కరించడానికి అహర్నిశలు కృషి చేస్తుందని రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఎన్డీఏ ఆదరిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తిరువూరు టౌన్ అధ్యక్షుడు నాళ్ళ సురేష్, గంపలగూడెం మండల అధ్యక్షులు మోహన్ రావు, తిరువూరు నియోజకవర్గ కో కన్వీనర్ అన్నవరపు క్రాంతి, ఏ కొండూరు మండల అధ్యక్షులు వంటా మురళి, మండల ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు మరియు ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి తేనెటీ ఇమాన్యుయల్, దళిత నాయకులు వేంపటి అబ్రహం, సేకు నాగేశ్వరరావు, తిరువూరు టౌన్ సీనియర్ నాయకులు దారా మాధవరావు, దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నాగుబండి ప్రభాకర్, నల్లగట్ల రాంబాబు ఎస్వి నరసింహారావు, పల్లెబోతల హరి, అన్నవరపు సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు భారతీయ జనతా పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు జస్టిస్ డాక్టర్ వి ఆర్ కె. కృపా సాగర్ చేతుల మీదుగా ..

# న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ కు ఉగాది పురస్కారం



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్నసంతర్పణ సేవాసమితి వారు మూడవ వార్షికోత్సవ వేడుకలు విజయవాడ కొత్తపేట, పొట్టి శ్రీరాములు కాలేజీలో నిర్వహించగా ఆ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హైకోర్టు జస్టిస్ డాక్టర్ వి ఆర్ కె కృపా సాగర్ ఉగాది పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గొడ్డంటి సాయి వినయ్ కుమార్ సత్కారం పొందారు. హెూమ్ గార్డ్ గా విధి నిర్వహిస్తూ చేరినప్పటినుండి తన తండ్రి జ్ఞాపకార్థంగా తను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ సేవ చేయాలనే సంకల్పంతో రోజుకు రూపాయి నెలకు 30 రూపాయలతో సంస్థ ద్వారా సేవ కార్యక్రమాలు మిత్రులు, శ్రేయోభిలాషులు సభ్యులు, ఇతర సంస్థలతో కలిసి నిర్వహిస్తూ రెండువేల కార్యక్రమాలు పైగా అనార్తులకు, వృద్ధులకు, పేద విద్యార్థిని విద్యార్థులకు, అనాధ పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పిల్లలకు, హిజ్రాలకు, దివ్యాంగులకు ఇలా ఎందరికో సుమారు లక్ష మందికి పైగా అన్నదానం కార్యక్రమం,లాక్ డౌన్ లో ఇతర ప్రత్యేక రోజుల్లో చిన్నారి మనసు (చిల్డ్రన్స్ డే), అమ్మ మనసు (మదర్స్ డే), ఆత్మీయ చేయుట వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ నూతన వస్త్రాలు చీరలు, డ్రస్సులు, దుప్పట్లు, మందులు, పౌష్టిక ఆహారం, కళ్ళద్దాలు, మెడికల్ క్యాంపులు రక్తదాన మరియు అవయవ దాన, దురాలవాట్ల పైన ప్రత్యేక అవగాహనలు, దివ్యాంగుల అంద కళాకారుల, పేద విద్యార్థిని విద్యార్థుల ప్రతిభలను వెలికి తీసి కార్యక్రమాలు నిర్వహించిన ఆయన సేవలకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం ఉచిత విద్య, గ్రంధాలయం ఏర్పాటు కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. అటువంటి సంస్థకు ఉగాది పురస్కారం ఎంతో హర్షినియమని ఆ సంస్థ ఇంకా ఎన్నో విజయాలను అందుకోవాలి అంటూ వక్తలు కొనియాడారు. ఆయన సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ కు శాలువా కప్పి ఉగాది పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ జి.సమరం వాసవ్య నర్సింగ్ హెూమ్, కొత్త గణేష్ బాబు గవర్నర్ వాసవి క్లబ్, గుండు దిలీప్ అన్నసంతర్పణ సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి, మరి కొంతమంది ప్రముఖులు హాజరయ్యి ప్రత్యేక అభినందనలు అందిస్తూ సంస్థ సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

# రవీంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం!!!




**మచిలీపట్నం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన కొల్లు రవీంద్రను సోమవారం ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేయాలని రవీంద్రని కోరారు. ఎమ్మెల్యే రవీంద్రని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు స్టేట్ కౌన్సిల్ అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్, స్టేట్ కౌన్సిల్ సలహాదారు వి సుందర రామ్, సీహెచ్ రాజు, కృష్ణాజిల్లా అధ్యక్షులు ఏ. వి. జి. ఎస్. ఆర్. గౌరీ ప్రసాద్, ఉపాధ్యక్షులు నవీన్, డివిజన్ అధ్యక్షులు కె.వి. జాన్, డివిజన్ కార్యదర్శి కె. నాగమోహనరావు, డివిజన్ సభ్యులు రామకృష్ణ, శివ ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపత్ హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

**హిందూపురం జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**సంపత్ ను హత్య చేసిన నిధితులను కఠినంగా శిక్షించాలని అమలాపురం మాజీ ఎంపీ హరీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సోమవారం హిందూపురం పట్టణంలోని ఆర్అండ్ బి బంగ్లా వారు విలేకరులతో మాటాడుతూ సంపత్ ను హత్య చేసిన దోశులను అరెస్టు చేయాలి జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి డిమాండ్ చేశారు. ఒక దళిత న్యాయవాదిని ఇంత దారుణంగా, కిరాతకంగా నరికి చంపించటం చాలా దురదృష్టకరంఅన్నారు.



## ఓ చిన్నారి చేతన అమెరికాలో ఉంటోంది.. అమ్మమ్మ తాతయ్యల ఒడిలో ఇండియాలో పెరిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ



తాతయ్య రాసిన రచనల లయవిన్యాసానికిఆకర్షితురాలై అమెరికా లో కూర్చుని చదువుతూనే మదిని దోచిన మంచి ఊహలు తాతయ్యలా రాయాలని నిర్ణయించుకుంది..తన ఊహల ఊసులు...ఆలోచనల మంటలు అంతరంగంలో ఉద్భవించిన పూమొగ్గలుగా మార్చి.. తనకు బాగా పట్టు ఉన్న ఆంగ్ల భాషలోనే...కవిత్వ రెక్కలు కట్టుకుని ధీర గంభీర పదవిన్యాసంతో అనే పుస్తకంగా మలిచింది .తన తల్లిదండ్రులు, మామయ్యల సహకారంతో తాతయ్య సమక్షంలోనే పుస్తకాన్ని ఆవిష్కరించాలని ఇండియా వచ్చింది. మనుమరాలు లోని కవితాత్మక జ్వాలను సంపూర్తిగా ఆస్వాదిస్తూ... ఆశీర్వదిస్తూ తాతయ్య అమ్మమ్మ ప్రేమగా ఆ పుస్తక ఆవిష్కరణ సభను ఒక గొప్ప పేరున్న సాహిత్య సంస్థ ద్వారా సభ ఏర్పాటు చేశారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఆ సభను ఒక అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో చల్లని పానీయాలు, షడ్రుచుల భోజనాలు కూడా మిళితం చేసి నిర్వహించారు. అమెరికా నుంచి భారత్కు వచ్చి తన పుస్తకాన్ని పరిచయం చేయాలని ఉవ్విళ్ళూరిన ఆ బాలిక సాహసానికి ప్రేక్షకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున హాజరయ్యారు. చక్కని సభా ప్రాంగణానికి ముఖ్యమైన హంగులన్నీ ఉన్నాయి. ఆ సభలో మెరిసిన మెజారిటీ ఉపన్యాసకుల ఆశీస్సులు ఆ బాలికకు మెండుగా అందాయి.

Sense
Entwined
Into knots
Of emotions
of mystery
a flip after
another
carrying
an answer
or atwest
with each pound
of the heart
A new revelation
Submerging
Transforming
Perspectives
into
Questions

"ప్రపంచంలో ఎవరి దృక్కోణం వారిదే కానీ అవి ప్రశ్నార్థకాలుగా మారటమే నూతన వ్యక్తీకరణాలకు దోహదం చేస్తాయి
హృదయాలను భారంగా ముంచేస్తాయి..".. అంటూ ఆ బాలిక కలం పలికింది.

Blooms in Flame పుస్తక సమీక్ష జరిపిన ఉపన్యాసకులు , ప్రముఖ వైద్యులు కూడా కావడంతో ఆంగ్ల భాషలో పట్టు... కవిత్వపు గుట్టు విప్పి చెప్పిన సమీక్షా విధానం చక్కగా సాగింది... ఆయన మాటల్లో..ఒక కవితా వాక్యం.. వినేవారి గుండెల్లో ఎలా చెరగని ముద్ర వేస్తుంది...ఆ మాటలు వింటూ మనసులో ఎలా ఊహించుకుంటాం.. ఆ రూపం, రుచి, శ్రావ్యత ను ఎలా అనుభవిస్తాం.. అనేది సోదాహరణంగా వివరించారు . బాలిక ప్రయత్నాన్ని శ్లాఘించారు. బాలిక కూడా తన ప్రతిస్పందనను అద్భుతంగా వివరించింది.సమీక్షించిన వైద్య మిత్రులు చెప్పిన విధంగా.. ఒక కవితా వాక్యం మన మనసులో రూపు కల్పించే ఊహాచిత్రం ఎలా ఉంటుందో ఈ క్రింది పాటలో చూడండి...

""ఆకాశ వీధిలో ... అందాల జాబిలి ...
ఒయ్యారి తారను చేరి ఉయ్యాలలూగెనే
సయ్యాటలాడెనే .
జలతారు మేలిమబ్బు పరదాలు నేసీ ...
తెరచాటు చేసి ...
పలుమారు దాగి దాగి పంతాలు పోయి .పందాలు వేసి ...
అందాల చందమామ దొంగాటలాడెనే
దోబూచులాడెనే ...
ఆకాశ వీధిలో అందాల జాబిలి ఒయ్యారి తారను చేరి ఉయ్యాలలూగెనే
సయ్యాటలాడెనే

ఇలా..ఆ మాటలు వింటూంటే ఆ సీన్ కళ్ళముందు కదలాడేలా చేసేదే కవిత్వం. అమెరికా స్కూల్ లో చదువుకుంటున్న ఆ బాలిక రాసిన మరో కవిత్వం ఎలా అలరించిందో చూడండి...

REJOICE
Day after day
The windows once
So bright
Now continuously
Streaked of
Tears
As minutes turn
Into hours
And days
The longing
To feel
The bright Sun
Nourishing every
Chilling Breeze
Swaying
Spring flowers
Yet as the day
Nears to
An end
The hope drenched.
Like the sunless sky
But as the droplets
Slow
As the welcoming reds
And gentle blues
Sing towards a welcome,
Sadness lifts
Bringing in
Something inspiring
— Sphoorthi chandra
Bloom in Flame

ఒక పదిహేనేళ్ల బాలిక అంతరంగం ఎలా ఆలోచిస్తోందో చూస్తే... ఆశ్చర్యం కలుగుతుంది. ఆ వయసులో తల్లిదండ్రుల మాట వినని పిల్లలు ఎందరో.. కానీ ఇలాంటి మంచి సద్గుణవంతులు కూడా ఉంటారని సభ అభిప్రాయపడింది.

బాలిక పేరు: స్ఫూర్తి చంద్ర హనుమంతు
తాతయ్య పేరు: హనుమంతు రామచంద్రం
సమీక్ష : డాక్టర్ బండారు శ్యాం కుమార్

చంద్రం పేరుతో బాలిక తాతయ్య గారు అనేక శతక రచనలతో పాటు త్రిభాషల్లో కవిత్వం రాసే ఘనులు. ఈ వ్యాస రచయితకు చిన్న వయసు నుంచి మిత్రులు.

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).**

## తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చిత్రపటానికి క్షీరాభిషేకం




**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో పంజా సెంటర్ నందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.డి రెజాఉల్లాహ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు నారా లోకేష్ 4% ముస్లిం మైనారిటీ రిజర్వేషన్ లపై ఇచ్చిన హామీ నెరవేరుస్తామని చెప్పినా సందర్భంగా వారి చిత్ర పటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సీనియర్ మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్ బేగ్ మాట్లాడుతూజూన్ 4వ తేదీన ఎన్డియే కూటమి ఘన విజయం సాధించిన తర్వాత అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ఒక మంచి సుపరిపాలన రాబోతుందని ప్రజలందరు విశ్వాసించి మనకు అధికారం ఇవ్వడం జరిగిందన్నారు.దేశంలో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడవ సారి ప్రమాణస్వీకారం చేయడం అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి టిడిపి పార్టీకి రెండు కేంద్రమంత్రులుగా క్యాబినెట్ లో అవకాశం కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు.పవన్ కళ్యాణ్ పాత్ర అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోనూ కీలకంగా వ్యవహరిస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం, సురక్ష, భద్రత అనే అంశాల మీద ముందుకు వెళ్తామని అన్నారు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరానికి ముందే అమరావతి, పోలవరంలో పనులు ప్రారంభించడం హర్షిదగ్గ విషయం అని అన్నారుఇటీవల టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, యువగళం రధసారధి నారా లోకేష్ నేషనల్ మీడియాలో మాట్లాడుతూ విలేకరి అడిగిన ప్రశ్నకు గత ప్రభుత్వ హయాంలో కూడా 4 శాతం ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఇంకా మరెన్నో పథకాలను ముస్లిం మైనారిటీలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మైనారిటీలు నారా లోకేష్ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞత తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్.డి.రెజాఉల్లాహ్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సలీం, మైనారిటీ నాయకులు షేక్ తాజుద్దీన్, ఇమ్రాన్, అబ్దుల్ సత్తార్, ఫైజాన్, ముజఫ్ఫర్ బేగ్, అలీ, సుభాని, మొబీన్, రంజాని, అజ్గర్ బాషా, షఫీవుల్లాహ్, కరీముల్లా, ఖాదర్, రియాజ్, సుభాని, అజీజ్, షబ్బీర్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నకిలీ జర్నలిస్టులపై చర్యలు తీసుకోండి




**కృత్తివెన్ను జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను, బంటుమిల్లిలో నకిలీ విలేఖర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక జర్నలిస్టులు పోలీసులను కోరారు. ఈ మేరకు ఎస్ ఐ నాగరాజు కి ఆదివారం రాత్రి కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవలి కాలంలో కొంత మంది జర్నలిస్టులమని చెప్పుకుని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, జాతీయ రహదారిపై బియ్యం లారీలను ఆపి డబ్బులు వసూళ్లు చేస్తున్నారనీ తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటిపై విచారణ జరిపి నకిలీ విలేఖర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక జర్నలిస్ట్ లు, పి కేశవులు జి సత్యనారాయణ ఏ వరద రాజులు,రామకృష్ణ సామ్యూల్,వెంకటేశ్వరవు ఈశ్వర్, మోహన్ పాల్గొన్నారు

## తెలుగు సినిమా రంగంలో అన్‌స్టాపబుల్ అగ్రహీరో.. హిందూపురంఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు

**–మాజీ ఎమ్మెల్యే రావితో కలిసి కేక్ కట్ చేసి.. అభిమానులు, టిడిపి నేతలకు తినిపించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము –బాలకృష్ణ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించిన టీడీపీ పార్టీ నాయకులు, అభిమానులు**



**గుడివాడ :జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** తెలుగు సినిమా రంగంలో అన్‌స్టాపబుల్ అనిపించుకున్న అగ్రహీరో.. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి బాలయ్య బాబు పుట్టినరోజు కట్ చేసి అభిమానులు, టిడిపి నేతలకు తినిపించిన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. ఈ సందర్భంగా జిందాబాద్ నటసింహం బాలకృష్ణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసిన అభిమానులు. అనంతరం మండల టిడిపి నాయకుడు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వెనిగండ్ల రాము.. సుబ్రహ్మణ్యం కు కేక్ తినిపిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ ఎన్టీఆర్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి.. టిడిపి జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే రాము. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ పెద్ద ఎత్తున జరుగుతున్న బాలయ్య బాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సినీరంగంలో అభిమాన కథానాయకుడిగా, రాజకీయ రంగంలో ఆదర్శ ప్రజానాయకుడిగా వెలుగొందుతూ.. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా సామాజిక రంగంలో సైతం... ప్రజలకు విశేష సేవలందిస్తున్న హిందూపూర్ హ్యాట్రిక్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుని ఆశీస్సులతో మా బాలయ్య నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పుట్టినరోజు వేడుకల్లో పెద్ద సంఖ్యలో బాలయ్య బాబు అభిమానులు, గుడ్లవల్లేరు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.





జై వాసవి జై జై వాసవి.. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఇ. సి. మెంబర్ గా గుడివాడ ప్రముఖులు తాడిపర్తి శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా రఘుబాబు లు నియమితులయ్యారు. గుడివాడ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ్ సత్యనారాయణ, నియామక పత్రాలను యక్కలి మణిదీప్ ల ఆధ్వర్యంలో అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ ఆర్య వైశ్యలు అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు ప్రముఖులు తాడిపర్తి శ్రీనివాస్, జిల్లా రఘుబాబు లను అభినందించారు. **గుడివాడ –వార్త ప్రభ**

## నిరుపేదలకు పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి-బండి రమేష్



**కూకట్ పల్లి,జూన్10 (వార్తాప్రభ):**ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన సంగెపుల బక్కయ్య గత కొంతకాలం నుండి అనారోగ్యానికి గురయ్యారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ ప్రాంతానికి చెందిన బక్కయ్య కుమారుడు శ్రీకాంత్ కూకట్ పల్లి సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా నిమ్స్ ఆస్పత్రికి పంపించి ఎస్టిమేషన్ తెప్పించుకుని ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు.ఈ మేరకు ప్రభుత్వం నుండి రూ.1 లక్ష 75 ఐదు లేలు మంజూరయ్యాయి. విషయాన్ని అతని కుమారుడు శ్రీకాంత్ కు తెలిపి బాలానగర్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యానికి గురైన బక్కయ్య కుటుంబానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బక్కయ్య కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**కాకినాడ :జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు,ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షుడు అంగాని శేషగిరి వర్మ పలు దేవాలయాలలో బాలకృష్ణ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాలల సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఆధ్వర్యంలో పులి పద్మకుమారి, రవి వర్మ, భవాని, ప్రశాంత్ చౌదరి, కామేష్, పైలా శ్రీనివాసరావు, పైలా సాగర్ కిరణ్, అడపా జగదీష్, ఉప్పు మురళీకృష్ణ, మండపాక నాగబాబు, అంగాని శేషగిరి వర్మ, అడపా గోపి మరియు ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పేదలకు అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా 742వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు. రాష్ట్ర కమిటీ తరఫున బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాలకృష్ణ అటు సినీరంగంలో ఇటు రాజకీయాలలో రాణిస్తున్నారన్నారు.హిందూపురంలో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి అభిమానులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవాకార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు టిడిపి కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభకు బార్ అసోసియేషన్ అభినందనలు



**ప్రత్తిపాడు జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని న్యాయవాదులు ఎమ్మెల్యేను కోరారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ విషయాలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొల్లా వీర్రాజు, సీనియర్ న్యాయవాదులు రాజాల చిట్టిబాబు,బుగత శివ, బత్తిన సింహాచలం, అవసరాల దేవి, చామర్తి మూర్తి, గెడ్డం కామేశ్వరరావు,పైల ఎర్రా పాత్రుడు,శిడగం శివ, కలవలపల్లి సుజన తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను ఘనంగా సత్కరించిన రేషన్ డీలర్లు



**జి కొండూరు జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి):**సాధారణ ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అఖండ మెజారిటీ తో గెలిసిన వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను జి.కొండూరు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు సోమవారం ఘనంగా సత్కరిం చారు.ఐతవరం గ్రామంలో ఎమ్మెల్యే ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకం గా కలిసి రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ డీలర్ల ఎదుర్కొన్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి అనే అంశం తో.. గుడివాడ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న వెనిగండ్ల రాము

■ మీడియాకు తెలిపిన వైసీపీ యువజన విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ..



**గుడివాడ :జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** దారుణమయిన ఓటమిని జీర్ణించుకోవడం కష్టంగా ఉన్నా కూడా ప్రజాస్వామ్యం లో ప్రజా తీర్పుని గౌరవిస్తున్నామని కృష్ణాజిల్లా వైఎస్సార్ సీ.పీ. యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ ఓ ప్రకటన లో మీడియా కు తెలిపారు. ముందుగా మచిలీపట్నం పార్లమెంటు లో గెలిచిన ఏడుగురు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులకు, జనసేన పార్టీ పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరీకి శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లాలో ఒక్క సీట్ కూడా గెలవలేక పోవడం బాధ కలిగించింద అన్నారు. 53వేలు పైచిలుకు మెజారిటీతో గెలిచిన గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము అభినందనలు తెలియచేసారు. కేవలం ఎన్నికలకు 17 నెలలు 11రోజులు ముందు గుడివాడ లో అడుగుపెట్టి అభివృద్ధి అనే అంశం తో గుడివాడ ప్రజల నమ్మకాన్ని రాము గెలుచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా సహకరిస్తామని తెలియజేసారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కటారి సత్యనారాయణ పేరును కొత్త మున్సిపల్ ఆఫీస్ కు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. గుడివాడ నియోజక వర్గంలో బూత్‌ల వారీగా ఓట్ల వివరాలను సేకరించి, ఓటమికి కారణాలను సమీక్షిస్తున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి కష్టం..లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా కృషీ చేస్తామని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకుడు రామినేని

**గుడివాడ జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నర్సాపురం ఎంపి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను సోమవారం ఢిల్లీ లోని కేంద్ర మంత్రి స్వగృహంలో రాష్ట్ర బిజెపి నాయకుడు రామినేని వెంకటకృష్ణ కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రామినేని ఒక ప్రకటన చేస్తూ.. నరేంద్రమోడీ మూడో సారి మన ప్రధానిగా నిలవడం అభినందనీయమన్నారు. ఆంధ్రపదేశ్‌కు సంబంధించి నర్సాపురం ఎం.పి. భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రిగా ఎన్నికవడం గొప్ప విషయమనీ పేర్కొన్నారు.



# అలుగుటయే ఎరుంగని అజాతశత్రువే ఆగ్రహించినవాడు



**విస్సన్నపేట జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గంలో 20 14 సంవత్సర ఎన్నికలలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా 20 19 ఎన్నికలలో వైసిపి అధికార పక్ష ఎమ్మెల్యేగా ఓటర్ దేవుళ్ళు ఆశీస్సులతో సేవలు అందించినట్లు తిరువూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. ప్రజలకు వైసీపీ ప్రభుత్వం బటన్ నొక్కుడు తప్ప రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. వైసిపి పార్టీ దారుణంగా ఓడిపోయిందని మొనగాడు జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని ఆయన కితాబిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో తిరువూరు వచ్చి వైఎస్ జగన్మోహన రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అని అన్నారు. 2023 నాటి నుండి వైసీపీ దూరంగా ఉంటున్నాను అన్నారు. ఐ ప్యాక్ సలహాదారుల నమ్మి నట్టేట మునిగాడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు .ప్రజల మధ్యన నిరంతరం తిరిగింది గడపగడపకు మేము మమ్మల్ని అడిగావా జగన్మోహన్ రెడ్డి అని తన ఆవేశాన్ని వెలబుచ్చారు .నీవల్ల రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదు కనీసం ఎప్పుడైనా ఎమ్మెల్యేలను గుర్తించావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్నికి తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావులకు అభినందనలు తెలిపారు. నేను కూటమికి మద్దతు తెలిపి ప్రచారం చేశానని నా రాజకీయ భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందన్నారు. ఈ సమావేశానికి ముందు విస్సన్నపేట మండలంలో తెలుగుదేశం పార్టీ కి వెన్నుదన్నుగా నిలిచిన ప్రవాస ఆంధ్రుడు వల్లభనేని గిరి కొక్కిలిగడ రక్షణ నిధికి పట్టు శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించారు. అందుకు ప్రతిగా మరి ఒక పట్టు శాలువాతో ఎన్నారై గిరి ని రక్షణ నిధి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డిపల్లి సర్పంచ్ పంతంగి విజయ రమేష్ దంపతులు, విస్సన్నపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అను మోలు శివ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ, రోడ్లు లేక అవస్థలు పడుతున్న 17వ డివిజన్, రెండవ డివిజన్, మూడో డివిజన్ ప్రజలు

## అధికారులకు, నాయకులకు, ప్రజా సమస్యలు పట్టవా.......?



**జవహర్ నగర్,జూన్, 10:(వార్తా ప్రభ)** జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలో రెండవ డివిజన్ వైయస్సార్ నగర్,కాలనీలో సమస్యలను పట్టించుకోని. అధికారులు డివిజన్ కార్పొరేటర్లురెండవ డివిజన్, మూడవ డివిజన్ రోడ్లు డ్రైనేజీలు లేక వర్షాకాలం వస్తే చాలు ఇండ్లలోకి నీరు చేరి నీటితో పాటు విష పురుగులు ఇండ్లలోకి రావడం వలన భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు డివిజన్ కార్పొరేటర్ల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన. కనీసం సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మా యొక్క సమస్యలను మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి స్పందించి. మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ సమస్యలు ఉన్నాయి కాబట్టి చేయని పనినీ చేశామని చెప్తూ ప్రభుత్వ ఖజానాను జేబులు నింపుకుంటున్న ,కార్పొరేటర్లు,ఎన్నికల సమయంలో డ్రైనేజీలు వేస్తాం రోడ్లు వేస్తాం అని మాయమాటలు, చెప్పి గెలిచిన తర్వాత చేతులు దులిపేసు కుంటున్నారు. మున్సిపల్ అధికారులకు ఆటు కార్పొరేటర్లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా విని విననట్టు వ్యవహరిస్తున్నారు. విధి లైట్లు లేవని స్తంభాలు లేవని అడుగుతే ప్రభుత్వ అధికారులు మా దగ్గర స్టాకు లేవని చెప్తున్నారు.మేము మా సమస్యలను అటు ప్రభుత్వ అధికారులకు ఇటు డివిజన్ కార్పొరేటర్లకు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. గత ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నైనా డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తారని రెండవ డివిజన్ ప్రజలు వేడుకుంటున్నారు.

# నెహ్రూ బొమ్మ సెంటర్లో ఘనంగా ఎన్డీయే కూటమి విజయోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెదేపా జిల్లా బీసీ కార్యదర్శి ఈది నాగేశ్వరావు ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీ- బిజెపి- జనసేన అభ్యర్థులు ఎమ్ పి గా కేశినేని శివనాధ్ (చిన్ని) పశ్చిమ ఎమ్మెల్యే గా యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) ల అఖండ విజయాన్ని హర్షిస్తూ .. కేక్ కటింగ్, బాణాసంచా,డీజే సంగీతం ద్వారా సంబరాలు అంబరాన్ని తాకే విధంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్ ఎస్ బేగ్ హాజరై కేక్ కటింగ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరి ని అలాగే ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాద్ చిన్ని ని అఖండ మెజారిటీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి చేసిన నిరంకుశ పాలన ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం వల్లనే ప్రజలు మరొక్కసారి తప్పు చేయకూడదని తెలివితో ధర్మం వైపు నిలబడి కూటమి అభ్యర్థులను గెలిపించడం హర్షనీయమని తెలియజేశారు.కూటమి అభ్యర్థుల గెలుపులో జిల్లా బీసీ నాయకుల పాత్ర అనిర్వచనీయమని గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో అద్భుతంగా బీసీ నాయకులు ఈది నాగేశ్వరావు ఇతర బీసీ నాయకులు అద్భుతంగా పనిచేశారని వారి సేవలను కొనియాడారు..తెదేపా జిల్లా బీసీ కార్యదర్శి ఈది నాగేశ్వరావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎలమంచిలి సుజనా చౌదరి బిజెపి అభ్యర్థి గెలవరని వైసిపి పేటీఎం బ్యాచ్ వాట్సాప్ లలో నియోజకవర్గ ప్రజలకు తెలిసే విధంగా హల్చల్ చేశారని ఆ సమయంలో మైనార్టీ నాయకులు ఎం ఎస్ బేగ్ కూటమి అభ్యర్థులకు బాహుబలి లా అండగా నిలిచి ,అందరిని కలుపుకొని పోతూ తన శాయశక్తుల కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం శతవిధాల పోరాడి విజయం సాధించారని అందుకు ఎంఎస్ బేగ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి బెవర సుధాకర్, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి బూర కనకారావు,సీనియర్ నాయకులు,వడిపిన రాము,ఎర్రరెడ్డి,పీతల కనకారావు,పోతిన ధర్మారవు పక్కుర్తి దుర్గారావు,గాబు నూకరాజు,ఎస్ కే గౌస్, సారెపల్లి దుర్గారావు, వడిపిన రాము,నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి



భానుప్రకాష్,డివిజన్ అధ్యక్షులు సందక సురేష్,చక్రి మరియు, డివిజన్ తెలుగు యువత నాయకులు,మైలపిల్లి అప్పన్న,పోతినకొండ,రాంపిళ్ళా సూరిబాబు,పెద్ద ఎత్తున తెలుగు మహిళ, మరియు అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొని స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# మండల బిజెపి దళిత మోర్చా అధ్యక్షులుగా యల్లంటి శ్రీనివాసులు ఎన్నిక

దళితులకు అండగా ఉండే ఏకైక పార్టీ బిజెపి...

మండల అధ్యక్షులు గుండాల విజయ బాస్కర్ రెడ్డి





**చేజర్ల జూన్ 10 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీ చేజర్ల మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలును బిజెపి పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు మీసాల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో పలువురు చేరడం జరిగింది. మండల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షులుగా యల్లంటి శ్రీనివాసులు దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేలటూరి జయ రామయ్యలను ఎన్నుకోవడం జరిగినది.దళిత మోర్చా మండల అధ్యక్షులు యల్లంటి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని దళిత మోర్చా అధ్యక్షులుగా నన్ను నియమించడం పట్ల మండల బిజెపి నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు.అలాగే మండలంలో ఉన్న దళితులందరికీ అందుబాటులో ఉండి దళితులకు అండగా ఉంటామన్నారు.గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించడం పట్ల దళితులు తీవ్రంగా నష్టపోయారని ఈ ప్రభుత్వంలో కూడా అలాంటి పరిస్థితి రాకుండా దళితుల పట్ల గట్టి పోరాటం చేసి దళితులకు అందవలసిన ఎస్సీ నిధులను సాధించుకోవడంలో గట్టిగా పోరాటం చేస్తామని మండల దళితులకు భరోసాన్నిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్ దాస్ మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భముగా ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు.బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు మాట్లాడుతూ బిజెపి అంటే ఒక నమ్మకం ఒక గౌరవం అభివృద్ధికి దగ్గరగా ఉండే పార్టీ అని పేర్కొన్నారు.ఈ మండలంలో గత ఐదు సంవత్సరాలు దళితుల వెంట నడిచి వారి సమస్యలను తీర్చడంలో గట్టి పోరాటం చేశామని తెలియజేశారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఈ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రాకుండా దళితులకు దగ్గరగా భారతీయ జనతా పార్టీ ఉందని ఆ దిశగానే చేజర్ల మండలంలో దళితులకు అండగా ఉండేందుకు దళిత మోర్చా అధ్యక్షులుగా దళితులను ఎన్నుకోవడం పట్ల దళితులకు భారతీయ జనతా పార్టీ చాలా దగ్గరగా ఉందని తెలిపారు.దళితుల పక్షాన ఉండి గట్టి పోరాటం చేసి వారికి అందవలసిన సంక్షేమ పథకాలు అందేలా వెన్నంటే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వెంకట రామా నాయుడు మోహన్ మండల ప్రధాన కార్యదర్శులు లాలి వెంకటయ్య కామంచి భద్రయ్య ముస్లిం మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ కాలేషా గోమసాని రామచంద్రయ్య యనమల రవీంద్రారెడ్డి కప్పల పెంచలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004, 2005 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**దుండిగల్ జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి):** దుండిగల్ లోని ప్రభుత్వ పాఠశాల పూర్వపు పదవ తరగతి విద్యార్థుల కలయిక ఎంతో ఆనందంగా సాగింది. దుండిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004, 2005 పదవ తరగతి విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అలనాటి మధురస్మృతుల కోసం మళ్లీ ఒక రోజు అనే కాన్సెప్ట్ తో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా జత కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాము చదువుకున్న పాఠశాలలో సీసీ కెమెరాలు ఉంటే బాగుంటుందని మంచి ఆలోచనతో విద్యార్థులు అందరూ కలిసి తమ సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన విద్యార్థులను అభినందించారు.

# బివి జయ నాగేశ్వర్ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

■ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్



**ఎమ్మిగనూరు, జూన్ 10 ( వార్త ప్రభ** ఎమ్మిగనూరు నియోజవర్గం నుండి రెండవ సారి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన బీవీ జయ నాగేశ్వరరెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్ కోరారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి బివి మోహన్ రెడ్డి ఐదు సార్లు మంత్రి పదవి చేపట్టి ఎమ్మిగనూరు ను అభివృద్ధి పథకంలో నడిపించారు.తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న బీవీ జయ నాగేశ్వరరెడ్డి కి మంత్రి పదవిలో చోటు కల్పిస్తే మళ్లీ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రేపు జరుగనున్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం అమరావతిలోని చేయడం ఆనందంగా ఉందని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు భార్గవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ తాయన్న, కొండారెడ్డి, దస్తగిరి, ఈడిగ వెంకటేష్, నాగరాజు మంత్రికి రాజు, దస్తగిరి,గుగ్గిరి నరసింహులు,కడుకూరి తదితరులు పాల్గొన్నారు.




## ఖాళీ కడుపుతో ఈ ఒక్క పండును తింటే చాలు.. హైపర్‌టెన్షన్‌తో పాటు కిడ్నీలో రాళ్లు కూడా కరిగిపోతాయ్..!



కమలాపండుకు రెట్టింపు విటమిన్ సి, ఆపిల్‌లో కన్నా అయిదు రెట్లు ఎక్కువ పోషకాలు కలిగినది కివి పండు. ఇది అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాలతో పోరాడడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. కివీ పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్ డైజెస్టింగ్ ఎంజైములు, విటమిన్ సి ఉంటాయి. కివీ పండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ బీ6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్, జింక్, నియాసిన్, రైబోఫ్లావిన్, బీటా కెరోటిన్ మొదలైన పోషకాలు ఉన్నాయి. శరీరం సక్రమంగా పనిచేయడానికి ఈ పోషకాలన్నీ అవసరం. కొవ్వులూ, సోడియం తక్కువగా ఉండటం వల్ల హృద్రోగులూ, మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా ఈ పండును హ్యాపీగా తినొచ్చు. కివీ పండులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల బీపీ, కొలెస్ట్రాల్ అదుపులో ఉంటాయి. కివీ పండ్లు తింటే నేత్ర సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్‌కు దారి తీసే జన్యు మార్పులను నిరోధించే పదార్థం కివీలలో ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఫైబర్ అధికంగా ఉండే కివీ పండు జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. శ్వాస, ఆస్తమా వంటి సమస్యలను కివీ పండు తొలగిస్తుంది. గర్భిణీ స్త్రీలకు కివీ పండ్లను ఇస్తే మంచి పౌష్టికాహారం లభించడమే కాక బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది. వివిధ రకాల ఆహార పదార్థాల నుంచి లభించే అనేక పోషకాలు ఒక్క కివీ పండు తినడం వల్ల కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుండె, మూత్రపిండాలు, కండరాలు, నరాలు సక్రమంగా పనిచేయడానికి పొటాషియం అవసరం. ఒక కివిలో 215 %ఎస్త్ర% పొటాషియం ఉంటుంది. కివి వినియోగం మీ రక్తపోటు, నరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక రక్తపోటు, పక్షవాతం, మూత్రపిండాల్లో రాళ్లు, బోలు ఎముకల వ్యాధి వంటి గుండె సమస్యలను తగ్గించడంలో కివీ పండు ఉపయోగపడుతుంది. రోజూ రెండు మూడు కివీ పండ్లను తినడం వల్ల కీళ్లలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్ కరిగి శరీరాన్ని నీరుగా మారుస్తుంది. అంతేకాకుండా కిడ్నీ స్టోన్ కూడా కరిగిపోతుంది.

## జీలకర్ర నీళ్లలో బెల్లం ముక్క కలిపితే మహా అద్భుతం.. బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు



బెల్లం, జీలకర్ర నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. బెల్లం, జీలకర్ర నీటిని తాగడం ద్వారా రక్తహీనత నయం అవుతుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. బెల్లం, జీలకర్ర నీళ్లు తాగితే అనేక వ్యాధుల నుంచి శాశ్వత ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, విటమిన్లు, క్యాల్షియం, ఫైబర్ మొదలైనవి ఉంటాయి. బెల్లం, జీలకర్ర నీటిని తాగడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.. జీలకర్ర నీళ్లలో బెల్లం ముక్క కలిపి తాగితే అది దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది అనేక వ్యాధుల నుండి శాశ్వతమైన ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకోసం ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా జీలకర్ర వేసి మరిగించి అందులో బెల్లం ముక్క కలపండి. ఇది మన శరీరానికి అమృతంలా పనిచేస్తుంది. జీలకర్ర బెల్లం నీటిలో ఐరన్, కాల్షియం, డైటరీ ఫైబర్, విటమిన్లు సహా అనేక పోషకాలు ఉన్నాయి. జీలకర్ర బెల్లం నీరు త్రాగడం వల్ల తుంటి, వెన్నునొప్పి నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది.ఇది నేచురల్ బ్లడ్ ప్యూరిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది రక్తంలోని మలినాలను తొలగిస్తుంది. కడుపు సమస్యలతో బాధపడేవారు జీలకర్ర బెల్లం నీరు త్రాగాలి. ఇది జీర్ణ సమస్యలు, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నడుము నొప్పి ఉన్నవారు బెల్లం, జీలకర్ర కలిపి తీసుకోవాలి. బెల్లం, జీలకర్ర నీటిలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి వెన్నునొప్పి వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. బెల్లం, జీలకర్ర కలిపి తాగితే రక్తహీనత నయమవుతుంది. ఎందుకంటే బెల్లం, జీలకర్ర నీటిలో ఐరన్ కావాల్సింతగా లభిస్తుంది. ఇది రక్త లోపాన్ని భర్తీ చేస్తుంది. దీనితో పాటు, రక్తంలో ఉన్న మలినాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. సాధారణంగా ఆడపిల్లలు పీరియడ్స్ సమయంలో విపరీతమైన నొప్పులను ఎదుర్కోవాల్సి వస్తుంది. మీకు పీరియడ్స్ సమయంలో నొప్పి ఉండకూడదనుకుంటే, రోజూ కనీసం ఒక గ్లాసు బెల్లం నీటిలో టీ స్పూన్ జీలకర్ర పొడిని కలిపి తాగండి. ఇందులో ఉండే పోషకాలు పీరియడ్స్‌లో వచ్చే నొప్పి, ఇతర సమస్యలను దూరం చేస్తుంది. అంతేకాదు.. తలనొప్పికి కూడా చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది. తలనొప్పితో బాధపడేవారు రోజూ ఒక గ్లాసు బెల్లం, జీలకర్ర కలిపి తాగాలి. ఇందులో ఉండే పోషకాలు తలనొప్పి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా ఇతర వ్యాధుల నుండి కూడా రక్షిస్తాయి. బెల్లం, జీలకర్ర నీటిని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే సహజ గుణాలు శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరచి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారు తప్పనిసరిగా బెల్లం, జీలకర్ర కలిపిన నీటిని తాగాలి. బెల్లం, జీలకర్ర నీటిలో ఫైబర్ ఉన్నందున, ఇది మలబద్ధకం, గ్యాస్ మొదలైన కడుపు సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

## బొప్పాయి గింజల్లో పుష్కలమైన విటమిన్స్.. పరగడుపునే తింటే ఈ సమస్యలన్నీ పరార్..!

బొప్పాయి గింజలను నీళ్లల్లో నానబెట్టి తాగడం వల్ల ఇది మీ ఆరోగ్యానికి అవసరమైన అద్భుతమైన డిటాక్స్ డ్రింక్‌గా పనిచేస్తుంది. బొప్పాయి గింజల్లో ఫైబర్, ఎంజైమ్‌లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఖాళీ కడుపుతో తీసుకుంటే జీర్ణక్రియ సహజంగా జరుగుతుంది. బొప్పాయి సీడ్ వాటర్ పేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం సమస్యలను నివారిస్తుంది. అదేవిధంగా, బొప్పాయి గింజలను నమలడం వల్ల జీర్ణ సంబంధిత ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. బొప్పాయి సీడ్ వాటర్‌లో పాపైన్ వంటి ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్‌లను సమర్థవంతంగా బయటకు పంపడంలో సహాయపడతాయి. ఈ సహజమైన నిర్విషీకరణ ప్రక్రియ కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. మొత్తం శరీరాన్ని శుభ్రపరుస్తుంది. కాబట్టి కాలేయ సమస్యలు ఉన్నవారు ఒక గ్లాసు బొప్పాయి గింజల నీళ్లతో తమ రోజును ప్రారంభించాలి. మీ అల్పాహారంలో నానబెట్టిన బొప్పాయి గింజల నీటిని తీసుకోవటం వల్లమంచి ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది. బొప్పాయి సీడ్ వాటర్ అనేది విటమిన్ సితో సహా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉన్న సహజ పానీయం. ఖాళీ కడుపుతో ఈ పానీయం రెగ్యులర్ వినియోగం మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు 11 సాయంత్రంలోగా పూర్తి కావాలి

### ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలి-రాష్ట్ర సమన్వయాధికారి ప్రద్యుమ్న



విజయవాడ **జూన్ 10,(వార్త ప్రభ ప్రతినిధి)**: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం ఏర్పాట్లు 11వ తేదీ సాయంత్రం లోగా పూర్తి కావాలని రాష్ట్ర రవాణా రహదారులు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమ రాష్ట్ర సమన్వయ అధికారి పిఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. సోమవారం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్కు మేధ టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రధాన వేదిక వద్ద అధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లు, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర ఉన్నతాధికారులు వీర పాండ్యన్, రాష్ట్ర హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, రాష్ట్ర పోలీస్ అధికారులు, వివిధ జిల్లాల నుండి విధుల నిర్వహణకై విచ్చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కృష్ణ జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, తదితరులతో కలిసి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోపాటు పలువురు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారు. ఇందుకోసం ప్రధాన సభ వద్ద ప్రధాన వేదిక, బారికేడింగ్, గ్యాలరీల ఏర్పాటు, పారిశుధ్యము ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు.కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు వసతి, డ్యూటీ పాసులు జారీ,అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడంతోపాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.సభకు వచ్చే అతిథులకు, ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, ప్రజలకు, మీడియా వారికి పాస్ లు జారి చేయాలని,అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన వేదిక పుష్పాలంకరణ పక్కాగా నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన లేఅవుట్, గంగరాజు, విమానాశ్రయము, వెటర్నరీ కళాశాల,మేధా టవర్స్, పెట్రోల్ బంకు వద్ద గల పార్కింగ్ ప్రదేశాల నుండి ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను పూర్తి చేయాలన్నారు.ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గన్నవరం విమానాశ్రయం నుండి ప్రధాన సభ వేదిక వద్దకు రాకపోకలు, గవర్నర్ రాకపోకల కాన్వాయ్కి ఎలాంటి అడ్డంకులు లేకుండా పకడ్బందీగా ప్రణాళికా బద్ధంగా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక తో పాటు వివిధ ప్రయాణించే మార్గాలు పార్కింగ్ ప్రదేశాలు అన్నిచోట్ల సీసీటీవీ ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలన్నారు.ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ లింక్ ద్వారా అన్ని జిల్లాలలో ప్రజలు వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన గన్నవరం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో కృష్ణ జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి-ఎంపీపీ పద్మజా రెడ్డి





**అనుమనసముద్రంపేట జూన్ 10 (వార్తాప్రభ)** రాబోయే విద్యా సంవత్సరంలో మండలంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఏఎస్పేట మండల ఎంపీపీ బోయిళ్ళ పద్మజా రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మలు పేర్కొన్నారు. సోమవారం ఏఎస్ పేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మజా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు 70 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు పైగా సాధించినట్లు తెలిపారు.అలాగే ఈ ఏడాదికి సంబంధించి విద్యార్థులకు విద్యా కానుక పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అన్ని వచ్చి ఉన్నాయని త్వరలో అన్ని పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విధంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.పిఆర్ ఏఈ ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ మండలంలో సచివాలయాలు ఆర్ బికే విలేజ్ క్లినిక్ భవనాలు కొన్ని పూర్తి చేయడం జరిగిందని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అంగనవాడి సెంటర్ల ద్వారా తల్లులు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తు న్నామని తెలిపారు.అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పలు పంచాయతీలలో ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగిందని మరికొన్ని పంచాయతీలలో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు సుమారు 45 వేల పని దినాలు కల్పించడం జరిగిందని ఉపాధి హామీ ఎపిఓ తెలిపారు. ట్రాన్స్కో ఏఈ నిరంజన్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో వైర్లు కిందకు వేలాడుతున్నాయని గ్రామస్తులు తెలపడంతో అందుకు సంబంధించిన నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని త్వరలో మంజూరైన వెంటనే వాటి పనులను చేపడతామని తెలిపారు.జల వనరుల శాఖ ఏఈలు పెంచలయ్య పుల్లయ్యలు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా పెద్దబీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని తూములకు చెక్కలు ఏర్పాటు చేయాలని కోరారు చిరమణ ఏఎస్పేట పీహెచ్సీ డాక్టర్లు జ్యోతి రాణి మంజులమ్మ లు మాట్లాడుతూ ఇమ్యునైజేషన్ ఆరోగ్యపరంగా ప్రభుత్వం అందజేస్తున్న సేవల గురించి వివరించారు ఈ సమావేశానికి ఆర్డబ్ల్యూఎస్ ఆర్టీసీ ఆర్ అండ్ బి వ్యవసాయ శాఖ అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు అలాగే ఏఎస్ పేటలోని హిందూ స్మశానానికి బోరు ఏర్పాటుకు సభ్యులు ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ రాష్ట్రచేనేత జౌళి శాఖ డైరెక్టర్ ఆదిలక్ష్మి హౌసింగ్ ఏఈ వినోద్ ఏవో శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు పెద్దపీట

### మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారుక్ షుబ్లీ



**ఇబ్రహీంపట్నం జూన్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**–సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కమ్ముకున్న కారు చీకట్లో వీడిపోయి ప్రజాపాలన వచ్చిందని, ఈ పోరాటంలో టిడిపికి ముస్లిం మైనార్టీలు వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారుక్ షుబ్లీ. ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబునాయుడుకు అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారీ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మషాయక్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ జకావుద్దీన్ తో కలిసి సోమవారం దర్గాని సందర్శించారు.ఆస్థాన పీఠాధిపతి మరియు హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా వారిని సాదరంగా ఆహ్వానించారు. దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫారుక్ షుబ్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా నెలకొన్న కారు చీకట్లు వీడిపోయి, ప్రజలు కోరుకున్న ప్రజాపాలన వచ్చిందన్నారు. ఈ పోరాటంలో ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన ముస్లిం మైనార్టీలు మాత్రం చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. చంద్రబాబు పాలనలో మైనార్టీలకు తప్పకుండా పెద్దపీట వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక మైనారిటీలు మాత్రమే కాకుండా చంద్రబాబు పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, అన్ని వర్గాలకు మంచి జరుగుతుందని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్న సందర్భంగా కొండపల్లి దర్గాలో చంద్రబాబు ప్రభుత్వానికి అల్లా ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రం, చంద్రబాబు పాలన సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న నిత్య అన్నదాన లంగర్ ఖానాలో కుల, మతాలకు అతీతంగా అందరికీ ఉచిత అన్నదానం చేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అల్తాఫ్ బాబాను ప్రశంసించారు.జకావుద్దీన్ మాట్లాడుతూ చంద్రబాబు సెక్యులర్ భావాలు గల నాయకుడు అని, ఆయన మైనార్టీలకు తప్పకుండా న్యాయం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సర్వర్ సాహెబ్ (గోరే), మైలవరం నియోజకవర్గ ముస్లిం ఉపాధ్యక్షులు మహబూబ్ సుభాని, అప్సర్, మొయిన్, బాబు షేక్, సలీం, సయ్యద్ షా మొహమ్మద్ తాహేరుల్లా ఖాదరి, సయ్యద్ షా సిరాజుద్దీన్, గులాం రసూల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలం.

### – తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్



**కూకట్ పల్లి,జూన్10 (వార్తాప్రభ)**నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు ఈ. పవన్ కుమార్ మండిపడ్డారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ టి ఏ డైరెక్టర్ జనరల్ ను విధులనుంచి తక్షణమే తొలగించి సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మే 5వ తారీఖున జరిగిన నీట్ పరీక్ష ఫలితాలు మొదట మే 14న ప్రకటిస్తాం అని అన్నారు. సరిగ్గా ఎన్నికల ఫలితాలు వెల్లడించే తేది నాడే నీట్ ఫలితాలు ప్రకటించడం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టీ ఏ) అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల వారికి గ్రేస్ మార్కులు ప్రకటించి తెలంగాణ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపకపోవడం విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందని చెప్పినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం సమంజసం కాదన్నారు.ఇప్పటికైనా 23లక్షల విద్యార్థుల ఆవేదనను పట్టించుకుని తక్షణమే సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ను రద్దు చేయడమే కాకుండా ఎన్ టీ ఏ సంస్థని కూడా రద్దు చేసి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు . విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188